ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 22-11-2026 పేజీలు : 16



చెన్నైలో కావ్యా మారన్- అనిరుధ్ ల వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మల్లన్న కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులకు భరోసా

- మంత్రి దామోదర్‌ను కలిసిన సర్పంచ్ ఎడ్ల పోచయ్య
- నిర్వాసితుల పోరాటాన్ని గుర్తించిన మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు
- మామిడ్యాల సర్పంచ్ ఎడ్ల పోచయ్య



గజ్వేల్ నియోజకవర్గం, 21 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితులు చేసిన చారిత్రాత్మక పోరాటాలను గుర్తించి, అండగా నిలుస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నిములుగు మండలం మామిడ్యాల గ్రామ సర్పంచ్ ఎడ్ల పోచయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల పోచయ్య మాట్లాడుతూ ఇటీవల

11 పేజీలో...

గంజాయి మత్తుపై ఖాకీల ఉక్కుపాదం!

- అనంతారం ఎక్స్ రోడ్డు వద్ద మెరుపు తనిఖీలు
- వెంబడించి పట్టుకున్న ఎస్సై బృందం
- వైద్య పరీక్షల్లో నిర్ధారణ.. కేసు నమోదు
- గంజాయి సేవిస్తే కఠిన చర్యలని హెచ్చరిక
- పెన్ పహాడ్ ఎస్సై బాలు నాయక్

పెన్‌పహాడ్, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): గంజాయి మహమ్మారిని అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఎస్సై బాలు నాయక్ తన సిబ్బంది కానిస్టేబుళ్లు ప్రవీణ్, శంకర్‌లతో కలిసి అనంతారం ఎక్స్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులను చూసి ఇద్దరు వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించారు.

14 పేజీలో...

అంతర్జాతీయ సదస్సులో...

తెలంగాణ పీజీ విద్యార్థి డాక్టర్ విదాయత్ అలీ ప్రతిభ

14 పేజీలో...



రాజీమార్గమే రాజమార్గం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య

ప్రత్యేక లోక్ అదాలత్‌లో రూ.42.50 లక్షల చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం

5 పేజీలో...

పుల్కల్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

- మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు: ASI వెంకటేశం

చౌటకూర్ నవంబర్ 21 (విజన్ ఆంధ్ర):- పుల్కల్ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పుల్కల్ ఏఎస్ఐ వెంకటేశం హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా శనివారం చీన-161 జాతీయ రహదారిపై పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులను ఆపి తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తూ అమాయకుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఏఎస్ఐ వెంకటేశం సూచించారు.



భిక్కనూర్ పీఏసీఎస్ చైర్మన్‌గా రాజబాబు గౌడ్ ప్రమాణ స్వీకారం

- రైతులకు అందుబాటులో ఉంటూ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి..
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ



భిక్కనూర్, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): భిక్కనూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్‌గా లింగాల రాజబాబు గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్‌తో పాటు నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. యువ నాయకత్వానికి సొసైటీ బాధ్యతలు అప్పగించడంపై రైతులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

పాత నేరస్తులు పద్ధతి మార్చుకోవాలి..

- లేకుంటే రౌడీషీట్లు ఓపెన్ చేస్తాం

- మంచిర్యాల రూరల్ సీఐ జి. రవీందర్ హెచ్చరిక



నస్పూర్ (మంచిర్యాల), నవంబర్ 21(విజన్ ఆంధ్ర): పాత నేరస్తులు తమ ప్రవర్తనను మార్చుకొని సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని, లేనిపక్షంలో వారిపై రౌడీషీట్లు తెరవాల్సి వస్తుందని మంచిర్యాల రూరల్ సీఐ జి. రవీందర్ హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలువురు పాత నేరస్తుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారితో మాట్లాడారు. గతంలో వారిపై నమోదైన కేసులు, వారి ప్రస్తుత ప్రవర్తన, జీవన విధానం తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారికి కౌన్సెలింగ్ నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. గతంలో నేరాలకు పాల్పడిన వారు ఇకపై అలాంటి చర్యలకు దూరంగా ఉండాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని సూచించారు. పాత నేరస్తుల కదలికలపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుందని పేర్కొన్నారు. ప్రవర్తనలో మార్పు రాకుండా తిరిగి నేరాలకు పాల్పడితే, వారి వివరాలను పరిశీలించి రౌడీషీట్లు తెరవడంతో పాటు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కొక్కిరాల సురేఖ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మేయర్ దంపతులు, కార్పొరేటర్లు

నస్పూర్(మంచిర్యాల), నవంబర్ 21(విజన్ ఆంధ్ర): మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ జన్మదిన వేడుకలను శనివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. మేయర్ శ్రీ ధర్ని మధుకర్ -- సుజాత దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ.. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తరపున కొక్కిరాల సురేఖకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజా సేవలో ఉండే ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్లు రాచకొండ గోపాల్ రావు, ఖలీద్, కొండ్ర రాజేశ్వరి లింగయ్య, డివిజన్ అధ్యక్షులు గోపతి తిరుపతి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పిట్టల రవి, స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం శ్రీరాంపూర్‌లో జిల్లా స్థాయి ఫెన్సింగ్ శిక్షణా శిబిరం

నస్పూర్(మంచిర్యాల), నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఆదివారం శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో ఫెన్సింగ్ శిక్షణా శిబిరం (క్యాంప్) నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, కార్యదర్శి అవునూరి మహేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంప్‌లో పాల్గొనే అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల క్రీడాకారులు ఆదివారం ఉదయం 9:00 గంటలకు ప్రగతి స్టేడియంలో రిపోర్ట్ చేయాలని వారు సూచించారు. ఉమ్మడి జిల్లాలోని ఆసక్తి గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరానికి సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే కోచ్ ఎదునూరి వెంకటేశ్ ను 9550838190 నంబరులో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

యదార్థ సంఘటనల ఆధారంగా 'కురేన్ ఘాట్'..

- డిసెంబర్ 18న విడుదలకు సన్నాహాలు ?

-ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన చిత్ర బృందం

- ఉమ్మడి ఆదిలాబాద్‌ను సినీ హబ్‌గా తీర్చిదిద్దాలి:

- నిర్మాత బొబ్బల శంకర్



నస్పూర్(మంచిర్యాల), నవంబర్ 20(విజన్ ఆంధ్ర): మంచిర్యాల జిల్లా దేవాపూర్ ప్రాంతంలోని గిరిజన గూడాల్లో 2005 -10 మధ్య కాలంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా 'కురేన్ ఘాట్' చిత్రాన్ని నిర్మించినట్లు చిత్ర నిర్మాత బొబ్బల శంకర్ తెలిపారు. శుక్రవారం శ్రీరాంపూర్, నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో శ్రీమాన్, చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి ఆయన సినిమా ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొబ్బల శంకర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, ఇక్కడి ప్రకృతి అందాలు సినీ చిత్రీకరణకు ఎంతో అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు. స్థానిక కళాకారులను, సాంకేతిక నిపుణులను ప్రోత్సహించే విధంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను ప్రభుత్వం 'సినీ హబ్'గా అభివృద్ధి చేయాలని కోరారు. పూర్తిగా స్థానిక కళాకారులు, సాంకేతిక నిపుణుల తోనే ఈ సినిమాను తెరకెక్కించామని, భవిష్యత్తులో తాను నిర్మించబోయే చిత్రాల్లోనూ స్థానిక నటీనటులకే ప్రాధాన్యత కల్పిస్తానని స్పష్టం చేశారు. ప్రేమ కథతో కూడిన సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో హీరో శ్రీమాన్ సరసన సోనాక్షి కథానాయికగా నటించగా, దుర్గం విజయ్ కుమార్ కథ, స్క్రీన్ ప్లే, పాటలు, కెమెరా, దర్శకత్వ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, డిసెంబర్ 18న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో చిత్ర బృందం సభ్యులు తోట మహేష్, తోట రమేష్ రాజా, లక్కీ, లక్ష్మణ్, అంజిబాబు, ఆర్జి కాంపల్లి శ్రీనివాస్, బోనగిరి రాజిరెడ్డి, అనిల్, తిరుపతి, లింగు, వెంకటగిరి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పొగమంచుతో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి..!

- వాహనదారులారా.. వేగం తగ్గించండి.. ప్రాణాలు కాపాడుకోండి!

- శీతాకాలంలో రోడ్డు ప్రమాదాల ముప్పు..

- నిర్లక్ష్యం వద్దు.. జాగ్రత్తే మన రక్ష.

- కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి



కొండాపూర్ (విజన్ ఆంధ్ర నవంబర్ 21) : శీతాకాలం ప్రారంభం కావడంతో ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటోంది. దీంతో రహదారులపై ప్రయాణించే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు, ముందున్న వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి హెచ్చరించారు. పొగమంచు సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఓ ప్రకటనలో సూచించారు.

ముఖ్యంగా ఉదయం వేళల్లో ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా వాహనాల లైట్లు, పార్కింగ్ లైట్లు వినియోగించాలని, పొగమంచు తీవ్రతను బట్టి వాహన వేగాన్ని తగ్గించుకోవాలని తెలిపారు. ముందున్న వాహనానికి తగిన దూరం పాటించాలని, అనవసరంగా ఓవర్‌టేక్ చేయడం, వేగంగా వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. అవసరమైనప్పుడు మాత్రమే హారన్ వినియోగిస్తూ, రహదారిపై స్పష్టత లేని సమయంలో మరింత జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు, ఇతర వాహనాల డ్రైవర్లు సీటు బెల్టు ధరించాలని సూచించారు. వాహనాల బ్రేకులు, లైట్లు సక్రమంగా పనిచేస్తున్నాయో ముందుగానే తనిఖీ చేసుకోవాలని, పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు తొందరపడి ప్రయాణం కొనసాగించకుండా సురక్షితమైన ప్రదేశంలో వాహనాన్ని నిలిపి వరిస్థితులు అనుకూలించిన తర్వాత ప్రయాణం కొనసాగించాలని తెలిపారు.ప్రయాణం ఎంత ముఖ్యమో.. ప్రాణం అంతకంటే విలువైనది. గమ్యస్థానానికి కొన్ని నిమిషాలు ఆలస్యంగా చేరుకున్నా పర్వాలేదు కానీ, వేగంగా వెళ్లి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని ఎస్సై సోమేశ్వరి కోరారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాల భద్రతకు కూడా బాధ్యత వహించాలని సూచించారు.

నాడు అర్జీ పెట్టుకున్న రాని సీఎం రిలీఫ్ ఫండ్ నేడు మంత్రి చొరవతో మంజూరు

- నాడు అర్జీ పెట్టుకున్న రాని సీఎం రిలీఫ్ ఫండ్ నేడు మంత్రి చొరవతో మంజూరు

- మంత్రి పొన్నం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డు మంజూరు

- కాంగ్రెస్ నాయకుల సమక్షంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 21 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డుకు చెందిన నిరుపేద కుటుంబ యజమాని బొల్లి రాజు అనారోగ్యానికి గురై ఆర్థిక సహాయం కొరకు గత ప్రభుత్వ హాయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా గత ప్రభుత్వ హయాంలో నాలుగేళ్ల పాటు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు కోసం కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని అతని భార్య బొల్లి సుమలత తెలిపింది.మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ నిరుపేద కుటుంబ సమస్యను కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు ఇన్చార్జి పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి మళ్ళీ సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవాలని సూచించగా వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కి ఆకుటుంబం దరఖాస్తు చేసుకోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు అయ్యింది.శనివారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ఆ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులు అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మాణంలో ఉందని కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన కుటుంబానికి ప్రజాపాలనలో సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దండి.లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వడ్డేపల్లి వెంకటరమణ,కౌన్సిలర్ కేశవేణి రమేష్, కోఆప్షన్ సభ్యులు ఎండీ. హాసన్, 13వ వార్డు ఇన్చార్జి పచ్చిమట్ల శ్రీకాంత్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్, ఇందిరమ్మ గృహం,రేషన్ కార్డు కొరకు కృషి చేసిన 13వ వార్డు ఇన్చార్జి పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులకు బొల్లి సుమలత భర్త రాజు కృతజ్ఞతలు తెలిపారు.

నాగారంలో ఘనంగా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం

- పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: సర్పంచ్ గొరిగే ఉప్పలమ్మ బిక్షపతి



లింగాల గణపురం, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నాగారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి గొరిగే ఉప్పలమ్మ బిక్షపతి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం, అనుకోని ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొట్ల హరీష్, పంచాయతీ కార్యదర్శి మధు, జీపీఓ తులసి, గ్రామ పెద్దలు, రైతులు గొల్లపల్లి అఖిల్, ఉలెంగుల శ్రీను, బొట్ల యాదగిరి, బొట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి



మంచిర్యాల (క్రైమ్ రిపోర్టర్), నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడానికి సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన పెంచుకొని ప్రజా ప్రయోజనాల కోసం చట్టబద్ధంగా వినియోగించుకోవాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి ఆంజనేయులు సూచించారు. కమిటీ జాతీయ అధ్యక్షుడు జంగంటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగేండ్ల వెంకటేష్ సూచన మేరకు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పెద్దల చంద్రకాంత్ ఆధ్వర్యంలో ఆర్టీఐపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయులుకు జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్, కమిటీ బృందం పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం--2005 ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే పరిపాలనా వ్యవహారాలు, ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం తదితర అంశాలపై ప్రజలు సమాచారాన్ని ఎలా పొందవచ్చో వివరించారు.

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీని గ్రామస్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు బలోపేతం చేయాలని, ప్రజలకు ఆర్టీఐపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆంజనేయులు పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లాలో ఆర్టీఐ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు బీమా శేఖర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సాయికిరణ్, జిల్లా యువజన నాయకుడు బూతగడ్డ రాజేష్, మంచిర్యాల అసెంబ్లీ అధ్యక్షుడు రాజకుమార్, మంచిర్యాల మండల యువజన నాయకుడు రాజుకుమార్, జైపూర్ మండల అధ్యక్షుడు అమరాగొండ శివకుమార్, కోటపల్లి అధ్యక్షుడు సతీష్, సోషల్ మీడియా ఇన్‌చార్జి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 పోస్టర్ ఆవిష్కరణ

- పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ : ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా ఇండోర్ స్టేడియంలో డిసెంబర్ 17 నుంచి 22 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు

పోటీల నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహణకు సంబంధించి ఆయా శాఖలు చేపట్టిన ఏర్పాట్లు, క్రీడాకారులకు కల్పించనున్న సౌకర్యాలు, తదుపరి కార్యాచరణ వివరాలను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు మహబూబ్‌నగర్ ఆతిథ్యం ఇవ్వడం జిల్లా ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర



ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కూడా ఈ క్రీడా కార్యక్రమానికి ఆహ్వానించి, మరింత ప్రాధాన్యత తీసుకువచ్చేలా ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలు మహబూబ్‌నగర్‌లో నిర్వహించడం ద్వారా జిల్లాలోని గ్రామీణ ప్రాంత యువ క్రీడాకారులకు గొప్ప ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. ఈ పోటీలపై విస్తృత ప్రచారం కల్పించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు భాగస్వాములయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.

ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా మొత్తం 16 జట్లు పాల్గొననున్నాయని, ఇందులో 8 బాలుర జట్లు, 8 బాలికల జట్లు ఉంటాయని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి, భోజనం, రవాణా, భద్రత, వైద్య సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. క్రీడా వేదికతో పాటు క్రీడాకారులు బస చేసే ప్రాంతాల్లోనూ అవసరమైన అన్ని సౌకర్యాలు ముందస్తుగా సిద్ధం చేయాలని పేర్కొన్నారు. పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని, ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించి మహబూబ్‌నగర్ జిల్లాకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఖేలో ఇండియా సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటోలు దిగారు.

ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, శిక్షణ కలెక్టర్ సాయి శివాని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్.పి. వెంకటేష్, డి.ఆర్.ఓ. ఎ. నిర్మల, డి.ఎస్.పి. వెంకటేశ్వర్లు, డి.వై.ఎస్.ఓ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

మంచిర్యాల (క్రైమ్ రిపోర్టర్), నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): వాడబలిజ సేవా సంఘం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు బోడెంకి మహేష్ నేతృత్వంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన యువకులు, నాయకులు కలిసికట్టుగా పాల్గొనగా, సంఘం గౌరవ అధ్యక్షులు ఎర్రోళ్ల మల్లయ్య చేతుల మీదుగా జెండాను ఎగురవేశారు. అనంతరం 'వాడబలిజల ఐక్యత వర్ధిల్లాలి', 'జై వాడబలిజ', 'జై జై వాడబలిజ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు బోడెంకి మహేష్ మాట్లాడుతూ.. నవంబర్ 21న ప్రపంచంలోని అన్ని దేశాలు, రాష్ట్రాలు, జిల్లాల్లో మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నప్పటికీ, మత్స్యకారుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. మంచిర్యాల జిల్లాలో



వాడబలిజ, బెస్త, గంగపుత్ర కులస్తులు మత్స్యకారులుగా ఉన్నారని, స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు గడిచినా నేటికీ విద్య, వైద్యం, రాజకీయ రంగాల్లో వెనుకబడి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మత్స్యకారుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా 100 శాతం సబ్సిడీతో రూ. 5 లక్షల రుణం అందించాలని, 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు పింఛన్ మంజూరు చేయాలని బోడెంకి మహేష్ డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మత్స్య మార్కెట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికీ వాడబలిజ కులస్తులకు కుల సర్టిఫికెట్లు జారీ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గారే శంకర్, జిల్లా కోశాధికారి గగ్గూరి రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల దశరథం, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల రాజేష్, పట్టణ అధ్యక్షులు గగ్గురి సత్తయ్య, గగ్గురి తిరుపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి బోడెంకి కుమార్, పట్టణ ప్రచార కార్యదర్శి నాగుల రమేష్, బద్ది మల్లేష్, గగ్గురి రాజు, గంప రాజేష్, బోడెంకి మనోజ్, పానేం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు



-సర్పంచ్ మధుమోహన్

కుకునూరుపల్లి, నవంబర్ 21,విజన్ ఆంధ్ర :ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అండగా నిలుస్తున్నాయని సర్పంచ్ బూరుగు మధు మోహన్ అన్నారు. మండలంలోని మెదినిపూర్ గ్రామంలో శనివారం నూతన పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో కలిసి సర్పంచ్ అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి నవనీత, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల భీమా

- గతంలో రైతులకే.. ఇప్పుడు ప్రతి కుటుంబానికి బీమా రక్షణ


- 18-59 ఏళ్ల వయస్సు వారు ఇందిరమ్మ బీమాలో పేర్లు నమోదు చేసుకోవాలి

- సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా కార్యకర్తలు కృషి చేయాలి

గజ్వేల్, 21 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో నిర్వహిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గజ్వేల్ మాజీ ఎంఎల్ఏ, గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి నర్సారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతు బీమా ద్వారా కేవలం రైతులకు మాత్రమే బీమా సౌకర్యం కల్పించిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా కల్పిస్తోందని వివరించారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులు తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ వివరాలను సంబంధిత అధికారులకు అందజేసి పథకం లో పేర్లు నమోదు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందిస్తున్న బీమా భరోసాను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, కౌన్సిలర్ నరసింహారెడ్డి, స్థానిక నాయకులు నాయిని యాదగిరి, నక్క రాములు గౌడ్, సమీర్, గుంటుకు శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, అజీమ్ హసన్ తదితరులు పాల్గొన్నారు.

మరణంలోనూ విడిపోని ఏడడుగుల బంధం..

- చాగల్లులో విషాదం శోకసంద్రంలో కుటుంబ సభ్యులు





స్టేషన్ ఘన్‌పూర్,[illegible] (విజన్ ఆంధ్ర) :జీవితాంతం ఒకరికొకరు తోడుగా నిలిచిన ఆ దంపతులు.. మరణంలోనూ విడిపోలేకపోయారు. భర్త మరణించిన కొద్ది గంటల వ్యవధిలోనే భార్య కూడా కన్నుమూయడంతో స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని చాగల్లు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. చాగల్లు గ్రామానికి చెందిన వడ్లకొండ లోకనాథం (84), ఆయన భార్య వడ్లకొండ రామక్క (75) శుక్రవారం రాత్రి తీవ్ర విషాదానికి గురయ్యారు. శుక్రవారం రాత్రి సుమారు 9.50 గంటల సమయంలో లోకనాథం కన్నుమూశారు. భర్త మరణవార్తతో రామక్క తీవ్ర మనోవేదనకు గురై కన్నీరుమున్నీరుగా విలపించారు. భర్తతో ఎన్నో ఏళ్లుగా సాగిన జీవిత ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఆమె తట్టుకోలేని బాధకు గురయ్యారు. ఇదిలా ఉండగా, శనివారం తెల్లవారుజామున సుమారు 2.40 గంటల సమయంలో రామక్క కూడా కన్నుమూశారు. గతంలో జరిగిన ప్రమాదంలో ఆమె కాలుకు రాడ్ వేయగా, అనంతరం ఇన్ఫెక్షన్ కారణంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వృద్ధాప్యంలోనూ ఒకరి ఆరోగ్యం గురించి మరొకరు ఆలోచిస్తూ, పరస్పర అనుబంధంతో జీవించిన ఆ దంపతుల జీవితం ఇలా విషాదాంతం కావడం గ్రామస్తులను కలచివేసింది. వీరికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. గంటల వ్యవధిలోనే తల్లిదండ్రులిద్దరినీ కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఆ దంపతుల మరణంతో చాగల్లు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. జీవితాంతం కలిసి సాగిన వారి వైవాహిక ప్రయాణం ఒకే రాత్రిలో ముగియడం స్థానికులను కంటతడి పెట్టించింది.

ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల గృహ ప్రవేశంలో మేయర్ దర్ని మధుకర్

నస్పూర్ (మంచిర్యాల), నవంబర్ 20 (విజన్ ఆంధ్ర): ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధుకర్ పేర్కొన్నారు. శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్‌కు చెందిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు అన్నం అశోక్ – చంద్రకళ దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు.

అనంతరం మేయర్ దర్ని మధుకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ ఆత్మగౌరవంతో కూడిన గృహ వసతి కల్పించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని' ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారి ప్రత్యేక చొరవ, నిరంతర కృషి మరియు మార్గదర్శకత్వంతో నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ఎమ్మెల్యే గారి సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.42 వేల కనీస వేతనం చెల్లించాలి

- ఉద్యోగ భద్రత, ఈపీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలి

- డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో 'చలో ఢిల్లీ' పార్లమెంట్ మార్చ్

- సీఐటీయూ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ల విడుదల



మంచిర్యాల (క్రైమ్ రిపోర్టర్), నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండిపెట్టే కార్మికులకు కనీస వేతనం రూ.42 వేలు నిర్ణయించి చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాగం రాజారాం డిమాండ్ చేశారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ ఎండీ కరీంబి అధ్యక్షతన యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లేబర్ కోడ్ల రద్దు, కనీస వేతనం రూ.42 వేలు, కనీస పెన్షన్ పెంపు, కార్మికుల సమస్త సమస్యల పరిష్కారం కోసం 2026 డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో తలపెట్టిన 'చలో ఢిల్లీ' పార్లమెంట్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను నాయకులు విడుదల చేశారు.

?ఈ సందర్భంగా దాగం రాజారాం మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు నేటికీ సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. నిత్యావసర సరుకులు, కోడిగుడ్ల ధరలు రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ, ప్రభుత్వం మెనూ ఛార్జీలను పెంచకుండా కార్మికులను మోసం చేస్తోందని ఆరోపించారు. అలాగే హరే రామ హరే కృష్ణ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా అవుతున్న అల్పాహారం నాణ్యతగా ఉండటం లేదని ఆయన పేర్కొన్నారు.

?అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన నిర్వాహకులను కార్మికులుగా గుర్తించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచడంతో పాటు కోడిగుడ్లు, గ్యాస్‌ను ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత, ఈపీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 1న ఉదయం 10 గంటలకు ఢిల్లీలోని రాంలీలా మైదానం నుంచి పార్లమెంట్‌కు తరలివెళ్లి, కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు ప్రతిఘటన కొనసాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పాలకులు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు.

?ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ రఫియా, జిల్లా కమిటీ సభ్యులు మధునమ్మ, సవిత, రమాదేవి, సరిత తదితరులు పాల్గొన్నారు

రాజీమార్గమే రాజమార్గం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య

ప్రత్యేక లోక్ అదాలత్‌లో రూ.42.50 లక్షల చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం

మంచిర్యాల (క్రైమ్ రిపోర్టర్), నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): దేశ ఉన్నత న్యాయస్థానం ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, తాలూకా స్థాయిలో నిర్వహిస్తున్న ప్రత్యేక లోక్ అదాలత్‌లలో భాగంగా శనివారం మంచిర్యాల జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో ప్రత్యేక లోక్ అదాలత్‌లను నిర్వహించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ఎ. వీరయ్య తెలిపారు. ఇందుకోసం జిల్లావ్యాప్తంగా మొత్తం ఆరు లోక్ అదాలత్ బెంచ్‌లను ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. రాజీమార్గమే రాజమార్గమని, కక్షిదారులు రాజీమార్గం ద్వారా తమ కేసుల నుంచి విముక్తి పొందాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సమయం వృథా కాకుండా, అప్పీలుకు అవకాశం లేకుండా, ఇరు వర్గాల వారు గెలిచినట్లుగా అంతిమ తీర్పు లభిస్తుందని ఆయన వివరించారు.

?ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో మొత్తం 35కు పైగా కేసులను పరిష్కరించామని, అందులో ఎన్.ఐ. చట్టం కింద నమోదైన 37 చెక్ బౌన్స్ కేసుల్లో రూ.42,50,000 నష్టపరిహారాన్ని ఇప్పించి పరిష్కరించినట్లు న్యాయమూర్తి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎ. నిర్మల, సీనియర్ సివిల్ జడ్జి డి. రామ్మోహన్ రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జిలు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య, బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీసు అధికారులు, లైజన్ అధికారి సిహెచ్. వెంకటేశ్వర్లు మరియు న్యాయస్థానం సిబ్బంది పాల్గొన్నారు

రైనా నాయక్ ని అకారణంగా బహిష్కరించడం అనేది కుల బహిష్కరంగానే భావించాలి

- అల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ధరావత్ తిరుపతి నాయక్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 21 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల బిజెపి నాయకుడు రైనా నాయక్ ని సస్పెండ్ చేయడాన్ని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గిరిజన నేత ధరావత్ తిరుపతి నాయక్ మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్కన్నపేట మండల గిరిజన నాయకుడు రైనా నాయక్ ను బీజేపీ కుల దురహంకారంతో పార్టీనుండి బహిష్కరించడాన్ని
ప్రజాస్వామిక,సామాజిక వాదులు ఖండించాలని కోరారు.ఎన్నో ఏండ్లుగా భారతీయ జనతా పార్టీకి క్రియాశీల కార్యకర్తగా పనిచేసి పార్టీ పటిష్టతకు కృషి చేసి నాయకుల ఎదుగుదలకు కారణమైన నిజాయితీగల రైనా (సురేష్)నాయక్ ను గిరిజన వ్యతిరేక భావజాలం గల అగ్రకుల బీజేపీ నాయకులు అకారణంగా బహిష్కరించడం అనేది
కుల బహిష్కరంగానే భావించాలన్నారు.బిజెపి పార్టీ అంటేనే అగ్రవర్ణాల పార్టీ అని ఈ సంఘటనతో బీజేపీ హరిజన గిరిజనులు బహుజనులు ఈ ప్రజావ్యతిరేక బీజేపీ పార్టీ అని ప్రజలందరూ గమనించాలన్నారు.బీజేపీ హరిజన గిరిజన బహుజనుల వ్యతిరేక పార్టీ అని తెలిపారు.

ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్‌ను పరామర్శించిన న్యాయవాది మొహీద్ పటేల్



నారాయణఖేడ్ నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్‌ను ఎంఐఎం నారాయణఖేడ్ అధ్యక్షుడు, న్యాయవాది మొహీద్ పటేల్ శనివారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల చేతికి సర్జరీ చేయించుకుని కోలుకుంటున్న ఎంపీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ భేటీ ఆప్యాయంగా సాగింది.

గుట్టను గుల్ల చేస్తున్నా అధికారులకు కనిపించడం లేదా?

- గోదాము నిర్మాణం పేరుతో మల్లన్న గుట్టకు భారీ తవ్వకాలు!
- అనుమతులు ఉన్నాయా..? నిబంధనలు పాటిస్తున్నారా..?
- రెవెన్యూ, మైనింగ్ అధికారులకు తెలియకుండానే పనులు సాగుతున్నాయా?
- జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని స్థానికుల డిమాండ్
- విజన్ ఆంధ్ర -- ప్రత్యేక కథనం



నిలయాలు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషించే ఈ గుట్టలు నేడు అభివృద్ధి పనుల పేరుతో కనుమరుగయ్యే ప్రమాదం ఎదుర్కొంటున్నాయి. గోదాము నిర్మాణం పేరుతో గుట్టలనే గుల్ల చేస్తుంటే సంబంధిత అధికార యంత్రాంగం ఏం చేస్తోంది? కళ్ల ముందే తవ్వకాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడా? అన్న ప్రశ్నలు ఇప్పుడు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామంలోని మల్లన్న గుట్ట వ్యవహారంతో చర్చనీయాంశంగా మారాయి.

వెలుగుపల్లి గ్రామ పరిధిలోని మల్లన్న గుట్ట వద్ద గోదాము నిర్మాణం చేపట్టేందుకు భారీగా తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని సిద్ధం చేసే క్రమంలో గుట్ట స్వరూపమే మారిపోయేలా మట్టి, రాతి తవ్వకాలు జరుగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ తవ్వకాలకు సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకున్నారా? ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే పనులు జరుగుతున్నాయా? అన్న విషయాలపై ఇప్పటివరకు స్పష్టత లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

గోదాము పేరుతో గుట్టకు గండి!

అభివృద్ధి పనులు చేపట్టడం తప్పు కాదు. కానీ అభివృద్ధి పేరుతో సహజ వనరులను ఇష్టానుసారంగా ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసం? గోదాము నిర్మాణానికి స్థలం అవసరమైతే అందుకు చట్టబద్ధమైన అనుమతులు ఉండాలి. భూమి స్వరూపాన్ని మార్చే పనులకు నిబంధనలు పాటించాలి. మట్టి, రాతి తవ్వకాలు నిర్వహిస్తే మైనింగ్ శాఖ అనుమతులు అవసరమా లేదా అన్న అంశాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలి. కానీ మల్లన్న గుట్ట వద్ద జరుగుతున్న పనుల విషయంలో ఈ నిబంధనలు అమలవుతున్నాయా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

అధికారులకు తెలియదా..? తెలిసినా మౌనమేనా?

ఈ వ్యవహారంలో మరింత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. స్థానిక రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులను సంప్రదించగా తమకు తవ్వకాల గురించి సమాచారం లేదని చెప్పినట్లు తెలిసింది. స్థానిక తహసీల్దార్‌ను వివరణ కోరగా తన వద్ద ఈ తవ్వకాలకు సంబంధించిన సమాచారం లేదని తెలిపినట్లు సమాచారం. అదేవిధంగా మైనింగ్ శాఖ అధికారి రఘుబాబును సంప్రదించగా, తమ శాఖకు ఎలాంటి సమాచారం రాలేదని, అనుమతుల కోసం ఎవరూ సంప్రదించలేదని చెప్పినట్లు తెలిసింది.

మరి అధికారులకు తెలియకుండానే ఇంతటి తవ్వకాలు ఎలా జరుగుతున్నాయి? క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత కలిగిన శాఖలు ఏం చేస్తున్నాయి? గుట్టను తవ్వుతున్న విషయం స్థానికులకు కనిపిస్తుంటే అధికారులకు మాత్రం ఎందుకు తెలియడం లేదు? ఒకవేళ అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతుంటే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

సహజ సంపదకు రక్షణ ఏది?

గుట్టలు కేవలం రాళ్లు, మట్టి కుప్పలు మాత్రమే కావు. అవి ప్రకృతి పర్యావరణ వ్యవస్థలో భాగం. వాటి స్వరూపాన్ని మార్చే విధంగా విచ్చలవిడిగా తవ్వకాలు నిర్వహిస్తే భవిష్యత్తులో పర్యావరణ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. వర్షపు నీటి ప్రవాహ మార్గాలు మారడం, నేల కోతకు గురికావడం, సహజ భౌగోళిక స్వరూపం దెబ్బతినడం వంటి పరిణామాలు సంభవించే అవకాశం ఉంది. అందుకే నిర్మాణాల పేరుతో గుట్టలను తవ్వే విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఇప్పటికైనా మేల్కొనాలి.. విచారణ జరపాలి!

మల్లన్న గుట్ట వద్ద జరుగుతున్న తవ్వకాలపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ, మైనింగ్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. సంబంధిత స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి తవ్వకాల విస్తీర్ణం, లోతు, తవ్విన మట్టి, రాతి తరలింపు వివరాలను సేకరించాలి. గోదాము నిర్మాణానికి ఉన్న అనుమతులు, తవ్వకాలకు సంబంధించిన అధికారిక ఆమోదాలు, భూమి స్వరూప మార్పులకు సంబంధించిన నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలి. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



అసలు ప్రశ్నలకు సమాధానం చెప్పేదెవరు?

గోదాము నిర్మాణం కోసం మల్లన్న గుట్టను ఎంతమేర తవ్వారు? ఈ పనులకు అనుమతులు ఎవరు ఇచ్చారు? తవ్విన మట్టి, రాళ్లు ఎక్కడికి తరలిస్తున్నారు? రెవెన్యూ, మైనింగ్ శాఖలకు సమాచారం లేకుండానే పనులు సాగుతున్నాయా? లేక అధికారుల పర్యవేక్షణలో లోపాలున్నాయా? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

ప్రజా ప్రయోజనాల పేరుతో చేపట్టే నిర్మాణాలు ప్రకృతి సంపదకు నష్టం కలిగించకూడదు. మల్లన్న గుట్ట పరిరక్షణ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే స్పందించాలి. గుట్టను కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై లేదా? గుట్ట గుల్లయ్యాక స్పందిస్తారా? ఇప్పుడే అడ్డుకుంటారా? అన్నది వేచి చూడాల్సిందే!

నేడు మేడారం లో ఉద్యమ కారుల విస్తృత స్థాయి సమావేశం



భూపాలపల్లి నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల హక్కులు, ఆత్మగౌరవం,తెలంగాణ పునర్నిర్మాణం,స్థానిక సంస్థలలో 20 శాతం ఉద్యమకారులకు టికెట్లు కేటాయించాలని తదితర తీర్మానాలు ప్రవేశ పెట్టడం కోసం ఈ నెల 22 న ములుగు జిల్లా మేడారం లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ విస్తృత స్థాయి సమావేశం, జంపన్నవాగు నుండి పాదయాత్ర జరుగును.కే కేశవరావు ఆధ్వర్యంలోని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ కాల యాపన చేయకుండా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. వనదేవతలు సమ్మక్క సారక్కలు ఆదివాసీల హక్కులు ప్రాంతం కొరకు పోరాటం చేసిన గడ్డ మేడారంలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం హర్ష నియమన్నారు.వారి స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమకారులు వారి హక్కుల సాధన కొరకు ఉద్యమించాలి.కావునఉ మ్మడి వరంగల్ మరియు భూపాలపల్లి జిల్లా లోని ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

దళిత విద్యార్థి కుటుంబానికి అండగా ప్రొఫెసర్ దామోదరం

– వేతనంలో 50 శాతం ఆర్థిక సహాయంగా అందజేత..

- బాధిత కుటుంబానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి:

- డా. రంజిత్ కుమార్ మంద



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 22:దళిత విద్యార్థి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న జేఎన్‌టీయూహెచ్ రెక్టర్, సీనియర్ ప్రొఫెసర్ దామోదరం కి మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. రంజిత్ కుమార్ మంద ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థిని కోల్పోయిన కుటుంబానికి ఆ లోటును ఎవరూ పూడ్చలేరని, అయితే ఇలాంటి క్లిష్ట సమయంలో ఆర్థికంగా, మానసికంగా అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ప్రొఫెసర్ దామోదరం తన నెలవారీ వేతనంలో 50 శాతాన్ని విరాళంగా అందించడం అభినందనీయమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో చూపిస్తూ, బాధిత కుటుంబానికి అండగా నిలవడం అందరికీ ఆదర్శమని అన్నారు.ఈ సందర్భంగా జేఎన్‌టీయూహెచ్‌లో పనిచేస్తున్న దళిత సీనియర్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరూ తమకు సాధ్యమైనంత మేరకు ఆర్థిక సహాయం అందించాలని డా. రంజిత్ కుమార్ మంద విజ్ఞప్తి చేశారు.ప్రొఫెసర్ దామోదరం చూపిన మానవతా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని జేఎన్‌టీయూహెచ్ కుటుంబమంతా ఐక్యంగా బాధిత కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. మనం అందించే సహాయం ఆ కుటుంబానికి జరిగిన తీరని నష్టాన్ని పూడ్చలేకపోయినా, ఈ కష్టకాలంలో సమాజం తమకు తోడుగా ఉందనే ధైర్యాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు.ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, సామాజిక బాధ్యతకు, ఐక్యతకు, మానవత్వానికి నిదర్శనమని ఆయన తెలిపారు. కుల, వర్గ, హోదా భేదాలు పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ ఈ సహాయ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

పేద కుటుంబాలకు రూ.5 లక్షల బీమా భరోసా

- అర్హులందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచి మడావి వెంకటేష్

బెల్లంపల్లి నవంబర్ 21 విజన్ ఆంధ్ర : పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని తాటిగూడ సర్పంచి మడావి వెంకటేష్ కోరారు. శుక్రవారం కాసిపేట మండలం తాటిగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఆయన మాట్లాడారు.



ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి రాజేశ్వరి, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీఓ ఎస్‌కే సఫ్దర్ అలీతో కలిసి పథకం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించారు. అర్హులైన పేద కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే పథకం ఉద్దేశమని తెలిపారు. కుటుంబ పెద్దకు అనుకోని ఆపద ఎదురైతే ఈ బీమా ఆర్థికంగా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ధర్మారావుపేట సర్పంచి జె.రాధ, ఉప సర్పంచులు తమ్మినేడి విజయలక్ష్మి, గోపు శ్రీనివాస్, శ్యామ్ శేఖర్, కార్యదర్శులు అన్నపూర్ణ, కొండాపూర్, కోనూరు, ధర్మారావుపేట పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భిక్కనూర్ పీఏసీఎస్ చైర్మన్‌గా రాజబాబు గౌడ్ ప్రమాణ స్వీకారం

-రైతులకు అందుబాటులో ఉంటూ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి..

-రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ

భిక్కనూర్, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): భిక్కనూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్‌గా లింగాల రాజబాబు గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్‌తో పాటు నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. యువ నాయకత్వానికి సొసైటీ బాధ్యతలు అప్పగించడంపై రైతులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. నూతన చైర్మన్, పాలకవర్గ సభ్యులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహకార సంఘం



అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పంట రుణాలను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పట్టాదారు రైతు సహకార సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ భరోసా పథకాన్ని

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. కుటుంబానికి యజమాని, మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5 లక్షల బీమా అందించడం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు, మహిళా సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. అనంతరం భిక్కనూర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే ఇందిరమ్మ కుటుంబ భరోసా పథకంలో నమోదు చేసుకున్న లబ్ధిదారులకు జీవిత బీమా మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, సర్పంచ్ రేఖా సుదర్శన్, ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ లింబాద్రి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో సవితారెడ్డి, డీఎస్ఓ,రామ్మోహన్,పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్,నూతన పాలకవర్గ సభ్యులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముదిరాజుల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి



భిక్కనూరు, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంగంవల్లిలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గజ్జ భిక్షపతి, భిక్కనూరు మండల కేంద్రంలో సంఘం అధ్యక్షులు బండి రాములు సంఘం జెండాలను ఆవిష్కరించారు. కామారెడ్డి పట్టణంలోని లింగాపూర్‌లోనూ వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పున్న రాజేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గాన్ని వెంటనే బీసీ-ఏ గ్రూపులోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిరాజుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు వచ్చి సంఘటిత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా సంఘం అధ్యక్షులు గజ్జ భిక్షపతి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మత్స్య సహకార సంఘాల్లో ముదిరాజులకు సభ్యత్వాలు కల్పించాలని కోరారు. ముదిరాజుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పీటీసీ నందు రమేష్, బండి రాములు,

బీసీ వ్యతిరేకిగా వ్యవహరిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

- 42 శాతం రిజర్వేషన్లపై రామచంద్రరావు వ్యాఖ్యలను ఖండించిన జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి

- వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బీసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్



మంచిర్యాల (క్రైమ్ రిపోర్టర్), నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చడం సాధ్యం కాదంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఇటీవల ఢిల్లీలో మీడియాతో చేసిన వ్యాఖ్యలను జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి తీవ్రంగా ఖండించింది. ఆయన బీసీ వ్యతిరేకిగా వ్యవహరిస్తున్నారని సమితి నాయకులు మండిపడ్డారు.

?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎలాంటి ఉద్యమాలు లేకపోయినా అగ్రకులాల కోసం కేవలం ఐదు రోజుల్లోనే రాజ్యాంగ సవరణ చేసి, ఈడబ్ల్యూఎస్ (ఈఔ) పేరిట 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన బీజేపీ, బీసీల విషయంలో మాత్రం వివక్ష చూపుతోందని ఆరోపించారు. గత 80 ఏళ్లుగా రాజ్యాధికారానికి దూరంగా ఉంటూ, జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని బీసీలు ఉద్యమాలు చేస్తుంటే సుప్రీంకోర్టును బూచిగా చూపిస్తున్నారని విమర్శించారు. అగ్రకులాల రిజర్వేషన్లకు ఏ కోర్టు అడ్డురాదు కానీ, బీసీలు తమ హక్కులు అడిగేసరికి ప్రభుత్వాలు అనేక కొర్రీలు పెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ?బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని, బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు ఎండీ లతీఫ్, కొత్తకొండ రమేష్ పాల్గొన్నారు

నకిలీ డెత్ సర్టిఫికెట్ల కేసులో నన్ను వేధిస్తున్నారు

- కారోబార్ చిలుముల రవి ఆరోపణ..

- నిష్పక్షపాత విచారణకు డిమాండ్



బెల్లంపల్లి నవంబర్ 21 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మంచిర్యాల బుదకుర్డ్ గ్రామపంచాయతీలో నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాల జారీ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఈ కేసులో తనకు ఎలాంటి సంబంధం లేకున్నా తప్పుడు కేసులు పెడతామని పోలీసులు వేధిస్తున్నారని గ్రామ కారోబార్ చిలుముల రవి ఆరోపించారు. అసలు బాధ్యులను వదిలేసి తనతోపాటు కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్‌పై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. గత బుధవారం నుంచి తాళ్లగురిజాల ఎస్సై ప్రశాంత్ ప్రతిరోజూ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి విచారణ పేరుతో తప్పు ఒప్పుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని రవి తెలిపారు. లేనిపక్షంలో మరిన్ని కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక కొందరు ప్రజాప్రతినిధుల పాత్ర ఉందని చెప్పినప్పటికీ, వారి పేర్లు బయటపెట్టవద్దని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. తనకు సంబంధం లేని వ్యవహారంలో నిందితుడిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, తనకు న్యాయం చేయాలని రవి కోరారు. ఈ ఆరోపణలపై పోలీసుల వివరణ తెలియాల్సి ఉంది.

బీఆర్ఎస్‌ను జనాలు నమ్మడం లేదు గతమే తప్ప భవిష్యత్తు లేదు

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 22: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీష్ రావు చేసిన విమర్శలకు గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పాలనపై టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా స్పందించారు. సిద్దిపేటలో హరీష్ రావు కథ ముగిసిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. హరీష్ రావు మాట్లాడుతున్న తీరును తెలంగాణ సమాజం గమనిస్తోందని అన్నారు. తన మామ కోసం హరీష్ రావు ఏ స్థాయిలోనైనా నటిస్తారని, ఇలాగే పిచ్చి మాటలు కొనసాగిస్తే తెలంగాణ ప్రజల నుంచి తగిన సమాధానం తప్పదని హెచ్చరించారు. తన నియోజకవర్గ అభివృద్ధి కోసం హరీష్ రావు ఎప్పుడూ ముఖ్యమంత్రి వద్దకు వచ్చి అడగలేదని విమర్శించారు. అలాగే, ముఖ్యమంత్రి సిద్దిపేట పర్యటనకు హరీష్ రావు ఎందుకు హాజరు కాలేదని కూడా ఆయన ప్రశ్నించారు. పేదలకు కొత్త పింఛన్లు అందిస్తుంటే ఓర్వలేక కడుపుమంటతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హరీష్ రావు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు అందరికీ తెలుసని సత్యం శ్రీరంగం గుర్తు చేశారు. టీఆర్ఎస్ హయాంలో



ఎలా వ్యవహరించారో, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఎలాంటి నాటకాలు ఆడుతున్నారో ప్రజలందరికీ స్పష్టంగా తెలుసని ఆయన పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో ఆంధ్రా వాళ్లపై అక్కసు చూపించిన హరీష్ రావు, ఇప్పుడు అదే ఆంధ్రా వాళ్ళతో బిజినెస్ చేస్తున్నారు. ఆంధ్రా విద్యా సంస్థలను వెళ్లగొడతామని బ్లాక్ మెయిల్ చేసి, వసూళ్లు చేసుకున్నారు. ఇప్పటికీ ఆంధ్రా వాళ్ళతో పాల వ్యాపారం చేస్తున్న, హరీష్ రావు, వాస్తవాలు ప్రజలకు చెప్పాలి. బీజేపీ నేతలతో హరీశ్ రావు లోపాయికార ఒప్పందాలు వాస్తవం కాదా అని అన్నారు. భూనిర్వాసితుల హక్కుల కోసం దేశం లోనే చరిత్ర సృష్టించిన ఉద్యమం సిద్దిపేట ప్రాంత రైతులది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూనిర్వాసితుల హక్కుల కోసం సాగిన తొలి ప్రధాన న్యాయపోరాటాల్లో మల్లన్నసాగర్, కొండపోచమ్మ నిర్వాసితుల ఉద్యమం ఒకటి. మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల కోసం 18 గ్రామాలు, 20 వేల ఎకరాలకు పైగా భూములు ముంపునకు గురయ్యాయి. భూములు, ఇళ్లు కోల్పోయిన రైతులు, నిర్వాసితులకు న్యాయం జరగాలనే లక్ష్యంతో మేము వారి పక్షాన నిలబడి పోరాటం చేశాం అని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో రైతులకు అన్యాయం చేసారని కాళేశ్వరం, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్ భూములపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతోందని కాంగ్రెస్ వచ్చాక 3 సంవత్సరాలలో చేసిన కొత్త సంక్షేమం పనులు... ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, 500 కె గ్యాస్ సబ్సిడీ, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్య శ్రీ, 15 లక్షల కొత్త రేషన్ కార్డులు, రైతు రుణ మాఫీ, సన్న వడ్లకు 500 బోనస్, ఇప్పుడు కొత్తగా కోటి మందికి ఇందిరమ్మ జీవిత భీమా... ఇవ్వి కదా కాంగ్రెస్ గ్యారంటీ లు.. నిత్యం రేవంత్ అన్న మీద పడి ఏడ్చే సన్నాసులు ముందు ఇవ్వి తెలుసుకోవాలి అన్నారు.

'దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయాలి'

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



రామకృష్ణాపూర్, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) : ఇందిరమ్మ బీమా పథకం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను,కుటుంబ నామిని వివరాలను ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు అమరవాది వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రంలో క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణతో కలిసి ఇందిరమ్మ బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తు నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పులు లేకుండా పూరించాలని సూచించారు. ఈ పథకం ద్వారా కుటుంబంలోని 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగిన ఒక్కరికి ప్రభుత్వం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. కలెక్టర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ఆముదం గింజలు తిని ఆరుగురు చిన్నారులకు అస్వస్థత

- వాంతులు, తలతిరుగుడుతో ఆసుపత్రికి తరలింపు

గాదిగూడ, నవంబర్ 21(విజన్ ఆంధ్ర):: మండలంలోని లోకారి (బి) గ్రామంలో ప్రమాదవశాత్తు ఆముదం గింజలు తిని ఆరుగురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. ఆముదం గింజలు తిన్న అనంతరం చిన్నారులకు వాంతులు, తలతిరుగుడు వంటి లక్షణాలు కనిపించడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.అస్వస్థతకు గురైన చిన్నారుల వివరాలు ఇలా ఉన్నాయి. పెందూర్ అభిమన్ (6), ఇందుబాయి (6), దుర్గాబాయి (4), ధనుష్ (5), జంగు (5), పల్లవి (3) ఉన్నారు. వీరంతా లోకారి (బి) గ్రామానికి చెందినవారు.చిన్నారులు ఆముదం గింజలు తినడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలిసింది. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందించిన వైద్య చికిత్సకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. తల్లిదండ్రులు చిన్నారుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, విషపూరితమైన గింజలు, విత్తనాలు పిల్లలకు అందుబాటులో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.



రాజ్యాంగ చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి పిలుపు



బెల్లంపల్లి నవంబర్ 21 విజన్ ఆంధ్ర : నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాజ్యాంగ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమురాజుల శ్రీదేవి పిలుపునిచ్చారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగంలోని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని అన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ జీవితంతో ముడిపడిన ఐదు ప్రదేశాలను కేంద్ర ప్రభుత్వం పంచతీర్థాలుగా అభివృద్ధి చేసిందన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శులు ఉప్పులేటి స్రవంతి, చిలుముల స్వామి, బుడిమే విజయ్, పట్టణ అధ్యక్షుడు ఇప్ప స్వామి, నాయకులు కల్లెపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మత్స్యకార దినోత్సవము సందర్భంగా మత్స్య శాఖ ఇన్స్పెక్టర్ దామెర శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం



మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 21(విజన్ ఆంధ్ర) : దామెర శ్రీనివాస్ మత్స్యకార దినోత్సవ ప్రాముఖ్యతను గూర్చి వివరించడము జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జిల్లాలో ఏలినినో ప్రభావంతో చెరువులు అన్ని ఎండి పోయినందున మత్స్యకారుల జీవన విధానంపై తీవ్ర ప్రభావం ఏర్పడింది. అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. అలాగే 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారునికి ఆసరా పింఛన్లు మంజూరు చేయాలి. ప్రభుత్వం మత్యకారుల కొరకు ఉచిత చేప పిల్లల పంపిణీలో భాగంగా నగదు బదులు చేసి మత్స్యకార్లకు ప్రత్యక్షంగా సాయం చేయాలని కోరారు. మత్స్య కారులకు తక్కువ విస్తీర్ణంలో ఉన్నటువంటి వారి యొక్క స్థలంలో చేపల చెరువులకు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్ ముదిరాజ్ ఈ సమావేశంలో పిట్టల ధనుంజయ.పెద్ది సైదులు పిడుగు వెంకన్న, నగేష్, బాసణబోయిన ఎంకన్న, సైదులు మరియు వివిధ మండలాల మత్స్యకారులు పాల్గొన్నారు.

నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- హామీ ఇచ్చి మరిచిపోయారు..

- మంత్రి వివేక్ అడ్డుకుంటున్నారని నేతల ఆరోపణ

- స్పష్టమైన ప్రకటన చేయకుంటే ఆమరణ దీక్షకు దిగుతామని హెచ్చరిక



బెల్లంపల్లి నవంబర్ 21 విజన్ ఆంధ్ర : నేతకాని సామాజికవర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని నేతకాని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బెల్లంపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు గోమాస సచిన్ మాట్లాడుతూ.. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మూడు లక్షలకు పైగా జనాభా ఉన్న నేతకాని సమాజానికి రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

గత ఎన్నికల సమయంలో నేతకాని సామాజికవర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ఎంపీ గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం తమ సమాజం ఏకమై పనిచేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా హామీ అమలుకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. పలువురు మంత్రులు సైతం నేతకాని కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రికి లేఖలు రాసినట్లు తెలిపారు.

అయితే మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ కార్పొరేషన్ ఏర్పాటుకు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా జీవో నంబర్ 2 ద్వారా మాల కార్పొరేషన్లో ఉపకులంగా చేర్చడం తమ సమాజానికి అన్యాయం చేయడమేనన్నారు. నేతకాని సామాజికవర్గానికి ప్రత్యేక గుర్తింపు, అభివృద్ధి అవకాశాలు కల్పించాలని కోరారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ దుర్గం సోమయ్య, గట్టు భానేష్, శివలింగం, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి

-మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి



కుకునూరుపల్లి, నవంబర్ 21,విజన్ ఆంధ్ర : మండలంలోని కొనాయిపల్లి గ్రామంలో శనివారం చేయూత పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్‌లను మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పార్టీలకు సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ, ప్రజా ప్రభుత్వంలో పథకాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పిట్ల మంజుల, మండల పార్టీ అధ్యక్షులు కందూరి ఐలయ్య, గ్రామ ప్రజలు, ప్రొసీడింగ్ లు అందుకున్న లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం

-ముగ్గు పోసి పనులు ప్రారంభించిన సర్పంచ్ కోడూరి సాయ గౌడ్

-లబ్ధిదారుడికి మంజూరు పత్రం అందజేత



భిక్కనూర్, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన వంగూరు సాయి చరణ్‌కు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో శనివారం ఇంటి నిర్మాణానికి సంబంధించిన ముగ్గు పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్ హాజరై ముగ్గు పోసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ కోడూరి సాయ గౌడ్ మాట్లాడుతూ పేద, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.

గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వార్డు సభ్యుడు నట్ట లింగం తదితరులు పాల్గొన్నారు.

బుగ్గ కోనేరులో పన్నెండు నదుల గంగాహారతి

వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నప్రసాద వితరణ

బెల్లంపల్లి నవంబర్ 21 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం ప్రసిద్ధ బుగ్గ రాజేశ్వరస్వామి ఆలయ కోనేరులో పన్నెండు నదుల గంగాహారతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

బుగ్గ రాజేశ్వరస్వామి అన్నదాన ట్రస్ట్ చైర్‌పర్సన్ మసాది శ్రీదేవి శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సతీష్ శర్మ వేదమంత్రాల నడుమ గంగాహారతిని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జిల్లాపల్లి స్వరూప వెంకటస్వామి, మిట్ట చంద్రయ్య దంపతులు, బాలకృష్ణ, గోపి, అతిథి, సరోజ, పల్లె భూమేష్, దాతలు గణేష్--స్రవంతి, లక్ష్మి--శ్రీహరి, కౌన్సిలర్లు స్రవంతి, బత్తుల అనిత--సుదర్శన్, దుగుట స్వప్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాత మిట్ట చంద్రయ్య దంపతుల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

అటవీ ప్రాంతలో ఆకస్మిక తనిఖీలు

- గూడానికి భీమ్ జి నగర్ గా నామకరణం చేసిన సీఐ శ్రీనివాస్



భూపాలపల్లి నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) మండలం అటవీ ప్రాంతంలోని దూదేకులపల్లి గ్రామ శివారులోని గొత్తికోయ గూడాన్ని భూపాలపల్లి సీఐ శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గుత్తికోయ గూడంలోని గొత్తికోయ కుటుంబాలను కలిసి వారి జీవన స్థితిగతులు, జీవన విధానం, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి దైనందిన జీవితం, నివాస పరిస్థితులు, ఇతర ఇబ్బందుల గురించి ఆరా తీశారు.

ఈ సందర్భంగా గొత్తికోయలు తమ గూడానికి ఇప్పటివరకు ఎలాంటి పేరు లేదని, గూడానికి ఒక ప్రత్యేక పేరు పెట్టాలని సీఐ శ్రీనివాస్‌ను కోరారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సీఐ.. ఆ గూడానికి భీమ్ జి నగర్ గా పేరు పెట్టారు. దీంతో గొత్తికోయలు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ గూడంలోకి కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చినా, అనుమానాస్పద వ్యక్తుల సంచారం కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకునే దిశగా పోలీసుల ఈ పర్యటన కొనసాగిందన్నారు.

అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలదే

- ఓటు హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ముఖ్య అతిథిగా పాల్గొన్న సిరాజ్ హుస్సేన్



భూపాలపల్లి నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్ థర్డ్ ఫేస్ లో భాగంగా భూపాలపల్లి నియోజకవర్గ మండల అధ్యక్షులకు మరియు పట్టణ బి ఎల్ ఏ లకు శిక్షణ శిబిర కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ బాధ్యతను సామాజిక కర్తవ్యంగా స్వీకరించి ప్రజలకు అండగా నిలవాలని భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ సిరాజ్ హుస్సేన్ పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లిలో నిర్వహించిన ఓట్ బచావో -- దేశ్ బచావో ఎస్ఐఆర్ ఫేజ్--3 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఓటు రక్షక్ సేవకుల అప్లికేషన్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అప్లికేషన్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, ఎలా నమోదు చేసుకోవాలి, సామాన్య ప్రజలు తమ ఓటు హక్కును పరిరక్షించుకోవడానికి దానిని ఎలా వినియోగించుకోవాలి, బూత్ స్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఏ విధంగా సేవలందించాలనే అంశాలపై సిరాజ్ హుస్సేన్ వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి సుమారు 90 లక్షలకు పైగా ఓట్లు తొలగించబడినట్లు ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని, భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా 35 వేలకుపైగా ఓటర్ల వివరాలు అనామలీస్ డేటా (అనొమాలీస్ డేటా) కింద గుర్తించబడ్డాయని తెలిపారు.

అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని, ప్రతి బూత్‌లో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని డివిజన్లు, మండలాల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని, మండల కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాలు), ఓటు రక్షక్ సేవకులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు.

స్థానిక కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకమండలి సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు.

ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు. దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణ కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సిరాజ్ హుస్సేన్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో , భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ కొమురయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, బొతు రాజేష్, కుర్మిల శీను పొన్నగంటి శీను, బండం పద్మా రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోరిక సమయ నాయక్, క్యాతో సాంబమూర్తి, చీూఖ× జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్టేవాడ సురేష్, ఆలోత్ కిషోర్, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, స్థానిక కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....



ఆంగ్ల భాష పై పట్టు సాధించాలి

దండేపల్లి 21నవంబర్ (విజన్ ఆంధ్ర) : ఆంగ్లం అంటే ఎటువంటి భయాందోళనకు గురికాకుండా పట్టు సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాధికారి మంత్రి రాజు, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శోభ పేర్కొన్నారు.. ఆంగ్ల భాష ఉపాధ్యాయుల అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు శనివారం ఒలంపియాడ్, ఎడ్యు టాక్ పోటీలు నిర్వహించారు.. వీటిని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ పోటీల్లో ఓడిపోయిన మరింత పట్టుదలతో ముందుకు సాగాలన్నారు... ఒలంపియాడ్ లో సీనియర్ విభాగంలో ద్వారక ఉన్నత పాఠశాలకు చెందిన రఘువర్ధన్ ప్రథమ స్థానం, జూనియర్ విభాగంలో వెలగనూరు పాఠశాలలకు చెందిన రాజవీర్ సూర్య ప్రథమ స్థానం, ఎడ్యుటాక్ పోటీలో గుడిరేవు కు చెందిన అహల్య ,అర్చన సీనియర్ మరియు జూనియర్ విభాగాలలో ప్రథమ స్థానం గెలుచుకున్నారు.. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు అప్పాల మనోహర్, ఎల్టా మండల కన్వీనర్ ముత్తే వెంకటమల్లు, ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రూపాచారి, ఉమ తదితరులు పాల్గొన్నారు...

ప్రతి కుటుంబానికి భరోసా...

ప్రతి ఇంటికి ఆర్థిక రక్షణ! 32వ డివిజన్‌లో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం ప్రారంభించిన మేయర్ ధర్ని మధుకర్, అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య

నస్పూర్(మంచిర్యాల), నవంబర్ 21(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రతి కుటుంబానికి ఒక భరోసా, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా కల్పించాలనే లక్ష్యంతో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 32వ డివిజన్‌లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. శనివారం 32వ డివిజన్‌లో మేయర్ శ్రీ ధర్ని మధుకర్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ చంద్రయ్య గారు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ అన్వేష్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు స్థానిక ప్రజల నుండి బీమా పథకానికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాజు, కార్పొరేటర్లు కొండ్ర రాజేశ్వరి–లింగయ్య, రాచకొండ గోపాల్ రావు, ఎం.డి. ఖలీద్, తాళ్ల సంపత్ రెడ్డి, అగ్గు సాగర్, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కరీంనగర్‌లో నిర్వహించే బీజేపీ మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

- సిద్ధిపేట బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ కార్యకర్తలకు పిలుపు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 21 : సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిద్ధిపేట జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ సోమవారం రోజున కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరగనున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. ఇన్చార్జిలను నియమించారు. ఈ మహా పాదయాత్రకు బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నవీన్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతారన్నారు. మహా పాదయాత్రను విజయవంతం చేసి ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి హుస్నాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు ముఖ్య సంపత్ నాయక్,



నాయకులు మాచర్ల కుమారస్వామి లక్కిరెడ్డి తిరుమల,దొడ్డి శ్రీనివాస్, కుంట మల్లయ్య, తోట నమ్మయ్య,లూనావత్ మోహన్ నాయక్,వడ్లకొండ రవికుమార్,మురళి మోహన్,తోటస్వరూప, రాయికుంట చందు, తగరపు లక్ష్మణ్,వెల్దండి రాజేంద్రప్రసాద్,చెక్క బండి విద్యాసాగర్ రెడ్డి,గాదాసు రాంప్రసాద్,వరయోగుల అనంతస్వామి, బొల్లి శ్రీనివాస్, సతీష్, కుమార స్వామి,రత్నాకర్ రెడ్డి,బైరి అరుణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ మీడియా కమిటీ వైస్ చైర్మన్‌గా బిజ్జాల వెంకటరమణ

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 21(విజన్ ఆంధ్ర) : ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మీడియా కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా తొర్రూరుకు చెందిన బిజ్జాల వెంకటరమణ నియమితులయ్యారు.

ఈ మేరకు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గత మూడు దశాబ్దాలుగా మీడియాలో పనిచేస్తూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికై సుదీర్ఘ కాలంగా కృషి చేస్తున్నారు. ఆయన క్రియాశీలతను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఆర్యవైశ్య మహాసభ మీడియా కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ..... ఆర్యవైశ్యుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. సామాజిక సేవ, ఆధ్యాత్మిక, భక్తి కార్యక్రమాలు చేపడుతున్న ఆర్యవైశ్యులను ప్రోత్సహించే దిశగా మీడియాలో విస్తృత ప్రచారం కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరి గౌరీ శంకర్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజ్జాల అనిల్, చిదిరాల రవి, చిదిరాల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



విద్యుత్ ప్రమాదంలో ఆపరేటర్‌కు తీవ్ర గాయాలు

- ఫ్యూజ్ వేసేందుకు వెళ్లగా విద్యుత్ షాక్..

- మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు

గాదిగూడ, నవంబర్ 21(విజన్ ఆంధ్ర): మండలంలోని లోకారికే గ్రామంలో ఉన్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకున్న విద్యుత్ ప్రమాదంలో విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్ జాదవ్ గోకుల్ తీవ్రంగా గాయపడ్డారు. తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో ఆయన ఎడమ చేయి, వీపు భాగాలు కాలిపోవడంతో వెంటనే 108 అంబులెన్స్‌లో ఉట్నూర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. విద్యుత్ శాఖ అధికారుల వివరాల ప్రకారం.. సబ్‌స్టేషన్‌లో 33/11 కేవీ విద్యుత్ ఫ్యూజ్ పోవడంతో ఆపరేటర్ గోకుల్ ఫ్యూజ్ వేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో లోకల్ ఫీడర్లన్నింటినీ నిలిపివేసి, ఫ్యూజ్ వేసేందుకు పైకి ఎక్కారు. అయితే 33/11 కేవీ విద్యుత్ ఫీడర్‌ను పూర్తిస్థాయిలో ఓపెన్ చేయకపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోలేదు. దీంతో ఆయన విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే సిబ్బంది ఎంత అప్రమత్తంగా ఉన్నప్పటికీ చిన్నపాటి నిర్లక్ష్యం లేదా సాంకేతిక లోపం ప్రాణాలకే ముప్పుగా మారుతుందని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది. విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేసి, భద్రతా ప్రమాణాలు నిర్ధారించుకున్న తర్వాతే మరమ్మతు పనులు చేపట్టాల్సిన అవసరాన్ని ఈ ప్రమాదం స్పష్టం చేసింది.



ఈ ఘటనపై విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గోకుల్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. శాఖాపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని, వైద్య ఖర్చులు, అవసరమైన సహాయంపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కొలం సేవా సంఘం ఆధ్వర్యంలో డా,,అరుణ్ కుమార్ కు ఘనంగా సన్మానం



జైనూర్ నవంబర్ 21(విజన్ ఆంధ్ర)జైనూర్ మండల కేంద్రంలో కొమరం సూరు చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం కొలం సేవ సంఘం ఆధ్వర్యంలో డా,,అరుణ్ కుమార్ కు శాలవాతో సన్మానించారు.తుడుం దెబ్బ,రాష్ట్ర అధ్యక్షులు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతు డిసెంబర్ 9నబహిరంగ సభ చలో హైదరాబాద్ కార్యక్రమం లో భాగంగాఅదిమా ఆదివాసీ గురిజనులు తరలి రావాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆత్రం,రాజు,జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్,కూడుమేత,విశ్వనాథ్,ఆత్రం,భీంరావు,సిడం,చిన్ను కొలం సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రఘునందన్ రావు సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్న ప్రజాప్రతినిధులు నవాబుపేట సర్పంచ్

విజన్ ఆంధ్ర హత్నూర : హత్నూర మండల పరిధిలోని నవాబుపేట గ్రామ సర్పంచ్ ఎరుకల బుచ్చయ్య తోపాటు పలువురు వార్డు సభ్యులు భారతీయ జనతా పార్టీలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు సమక్షంలో చేరారు గత ఎన్నికల్లో సర్పంచిగా కాంగ్రెస్ విఆర్ఎస్ ఉమ్మడి అభ్యర్థిగా గెలుపొందిన బుచ్చయ్య తాజాగా బిజెపిలో చేరడం రాజకీయంగా ప్రధానం సత్కరించుకుంది ఈ సందర్భంగా నవాబుపేట సర్పంచ్ బుచ్చయ్య మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం తో పాటు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన తెలిపారు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన తెలిపారు మెదక్ ఎంపీ రఘునందన్ రావు మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాళ్దాస్ మల్లేశం గౌడ్ వారి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు కార్యక్రమంలో హత్నూర మండల్ బిజెపి అధ్యక్షులు ప్రభు గౌడ్ గ్రామ బూతు అధ్యక్షులు మల్లేష్ మండల బిజెపి ఉపాధ్యక్షులు పాండు వార్డు సభ్యులు మల్లేశం శైలజ ఆంజనేయులు శివశంకర్ నరేందర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

నేడు మేడారం ఉద్యమకారుల విస్తృత స్థాయి సమావేశం

భూపాలపల్లి నవంబర్ 21 (విజన్ ఆంధ్ర)రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల హక్కులు, ఆత్మగౌరవం,తెలంగాణ పునర్నిర్మాణం,స్థానిక సంస్థలలో 20 శాతం ఉద్యమకారులకు టికెట్లు కేటాయించాలని తదితర తీర్మానాలు ప్రవేశ పెట్టడం కోసం ఈ నెల 22 న ములుగు జిల్లా మేడారం లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ విస్తృత స్థాయి సమావేశం, జంపన్నవాగు నుండి పాదయాత్ర జరుగును.కే కేశవరావు ఆధ్వర్యంలోని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ కాల యాపన చేయకుండా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. వనదేవతలు సమ్మక్క సారక్కలు ఆదివాసీల హక్కులు ప్రాంతం కొరకు పోరాటం చేసిన గడ్డ మేడారంలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం హర్ష నియమన్నారు.వారి స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమకారులు వారి హక్కుల సాధన కొరకు ఉద్యమించాలి.కావునఉ మ్మడి వరంగల్ మరియు భూపాలపల్లి జిల్లా లోని ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా మహిళా అధ్యక్షురాలు గోపరాజు సాంబలక్ష్మి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసన్న, వాసాల స్వప్న, జయమ్మ, శారద, తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్ గౌడ సంఘం ఎన్నికలు ప్రశాంతం..

- నూతన డైరెక్టర్ల ఎన్నిక

- నూతన డైరెక్టర్ల ఎన్నిక

- గౌడ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తాం

- లింగంగారి రాజా గౌడ్



గజ్వేల్, 21 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎల్లమ్మ దేవాలయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన గౌడ సంఘం ఎన్నికలు అత్యంత ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల అనంతరం అధికారుల పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపు చేపట్టగా, రెండు ప్యానళ్ల నుంచి పలువురు అభ్యర్థులు డైరెక్టర్లుగా విజయం సాధించారు. లింగం గారి రాజా గౌడ్ ప్యానల్: లింగం గారి రాజా గౌడ్, అంకుల్ గారి ఉపేందర్ గౌడ్, గచ్చు భాయ్ వెంకటేష్ గౌడ్, పుర్ర నరసింహులు గౌడ్, సంగీతం అశోక్ గౌడ్. పంజాల గణేష్ గౌడ్ ప్యానల్: పంజాల గణేష్ గౌడ్, జంగం వెంకట్ గౌడ్, జంగం శ్రీనివాస్ గౌడ్, బాలయ్య గారి స్వామి గౌడ్ గెలిపొందారు. ఈ సందర్భంగా లింగంగారి రాజా గౌడ్ మాట్లాడుతూ తమ ప్యానల్‌లో విజయం సాధించిన డైరెక్టర్లందరికీ అభినందనలు తెలిపారు. తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన గౌడ సంఘం సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లందరి సహకారంతో అందరినీ కలుపుకొని ఐక్యంగా పనిచేస్తూ గౌడ సంఘాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. గీత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి పి. రవి, ప్రొసీడింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పోలింగ్ అధికారి యకుబుద్దిన్, గౌడ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

- - కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్



గజ్వేల్, 21 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఈ ఎన్నికల్లో లింగంగారి రాజా గౌడ్ ప్యానల్ ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు స్థానికంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్ విజేతలను అభినందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, వాటిని పక్కనపెట్టి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. గీత పారిశ్రామిక సహకార సంఘం మరియు గౌడ సంఘం సర్వతోముఖాభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు ఐకమత్యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, గీత కార్మికుల సంక్షేమం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం నూతన పాలకవర్గ సభ్యులు, గౌడ కుల పెద్దలు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులకు భరోసా

- మంత్రి దామోదర్‌ను కలిసిన సర్పంచ్ ఎడ్ల పోచయ్య

- నిర్వాసితుల పోరాటాన్ని గుర్తించిన మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు

- మామిడ్యాల సర్పంచ్ ఎడ్ల పోచయ్య



గజ్వేల్ నియోజకవర్గం, 21 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితులు చేసిన చారిత్రాత్మక పోరాటాలను గుర్తించి, అండగా నిలుస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ని ములుగు మండలం మామిడ్యాల గ్రామ సర్పంచ్ ఎడ్ల పోచయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల పోచయ్య మాట్లాడుతూ ఇటీవల సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న బహిరంగ సభలో మంత్రి దామోదర్ రాజనర్సింహ నిర్వాసితుల త్యాగాలను ప్రత్యేకంగా ప్రస్తావించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వేములఘాట్ వేదికగా 963 రోజుల పాటు గాంధేయ మార్గంలో సాగించిన నిరాహార దీక్షలు, 200లకు పైగా కేసులతో సాగించిన సుదీర్ఘ న్యాయపోరాటం దేశ చరిత్రలోనే చిరస్మరణీయంగా నిలిచిపోతాయని మంత్రి కొనియాడటం నిర్వాసితుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. నిర్వాసితుల సమస్యలన్నీ పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యే వరకు ప్రభుత్వం మరియు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్ల కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రికి శతకోటి వందనాలు తెలియజేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని తాము మొదటి నుండి భావించామని, అందుకు అనుగుణంగానే మంత్రి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.



5 లక్షల బీమా పథకం ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేయాలి

- మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిడాం వామన్

గాదిగూడ. నవంబర్ 21(విజన్ ఆంధ్ర):తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ను అర్హులైన ప్రతి కుటుంబం రూ. 5 లక్షల బీమా భరోసా సద్వినియోగం చేయాలని గాదిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిడాం వామన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని లోకారి – ధాబా – కే గ్రామాల్లో 5 లక్షల బీమా పథకం పోస్టర్లు విడుదల చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మండాడి జకు, గేడం షెడము, సోయం దేవుశావ్సర్పంచ్,ఆత్రం వసంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట రోడ్ లోని పోస్ట్ ఆఫీస్ ను పాత మున్సిపల్ కార్యాలయంలోకి మార్చాలి

-కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కోరిన స్థానిక బిజెపి నేతలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 21 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోస్ట్ ఆఫీస్ పట్టణంలోని ఇరుకైన అద్దె భవనం కొనసాగించటంతొ ప్రజలకు పోస్టల్ సేవలు మరియు రైల్వే రిజర్వేషన్ కోసం వచ్చే ప్రజలు ఎండకాలం ఎండలోనే వర్షకాలం వర్షంలోనే పోస్టల్, రిజర్వేషన్ సేవలకోసం చాలా సేపు నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఇట్టి విషయాన్ని హుస్నాబాద్ పట్టణ మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, బిజెపి నాయకులు తగరం లక్ష్మణ్,పోలోజు రవీందర్ తదితరుల ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వివరించారు.దీంతో వెంటనే స్పందించిన కేంద్రమంత్రి పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి హుస్నాబాద్ లోని పోస్ట్ ఆఫీస్ ను పాత మున్సిపల్ కార్యాలయంలో మార్చుటకు లేఖ ఇచ్చారని బిజెపి నాయకులు తెలిపారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయకపోతే డిసెంబర్ 15 నుంచి సమ్మె చేస్తాం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 21 : రాష్ట్రంలో ఆశా వర్కర్లకు18వేల రూపాయల కనీస వేతనం నిర్ణయించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం,ఉద్యోగ భద్రత కల్పించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ లేని ఎడల డిసెంబర్ 15వ నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నామని అంగన్వాడీ టీచర్ల జిల్లా అధ్యక్షురాలు కాల్వ సారిక తెలిపారు. ఈ సందర్భంగా శనివారం రోజున హుస్నాబాద్ లోని బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో సమ్మె నోటిస్ అందజేశారు. అనంతరం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా వర్కర్లు 28వేల మంది గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారన్నారు.వీరంతా బడుగు, బలహీన వర్గాలకు సేవలందిస్తున్నామని, గర్భిణీలు ఆసుపత్రిలో డెలివరీ అయ్యే విధంగా చూస్తూ తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడటంలో సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు దీర్ఘకాలిక వ్యాధులను, కరోనా మహమ్మారిని కట్టడి చేయడంలో కీలకంగా పని చేస్తున్నారన్నారు.

డబ్ల్యూహెచ్ఓ ఆశాలను గ్లోబల్ లీడర్స్ అని ప్రకటించిందని,ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు సబ్ సెంటర్ డ్యూటీలు,పల్స్ పోలియో తదితర అనేక పనులు చేస్తున్నామన్నారు.ఇంత శ్రమ చేస్తున్న ఆశాలకు నేటికీ రాష్ట్రంలో కనీస వేతనం లేదని కేవలం రూ.9,900/-లు మాత్రమే పారితోషికాలు చెల్లిస్తున్నారన్నారు.ఇతర ఏలాంటి



సౌకర్యాలు లేవని,ఐదు సంవత్సరాల నుండి పారితోషికాలు పెరగలేదని,నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని పని భారం పెరిగి వచ్చే పారితోషికాలు సరిపోక ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు.వెంటనే సమస్యలు పరిష్కారం చేయాలని డిసెంబర్ 15 నుండీ సమ్మెలోకి వెళ్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాల్వ సారిక, జిల్లా ఉపాధ్యక్షులు నాగేల్లి వద్మ ,లక్ష్మి,జిల్లా నహాయ శ్యామల,అరుణ, ప్రియాంక,కార్యదర్శులు తిరుమల, మంజుల, అంజలి, కవిత, రోజా,కోశాధికారి రాజమణి, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి సునీత,తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపేటలో మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమ్మ గారి జన్మదిన వేడుకలు

దండేపల్లి:21నవంబర్ (విజన్ ఆంధ్ర)మండలంలోని తాళ్లపేట గ్రామంలో మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖమ్మ గారి జన్మదిన వేడుకలనుశనివారం ఆకుల దుర్గాప్రసాద్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు కొక్కిరాల సురేఖమ్మ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. నాయకులు ఆకుల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకురాలిగా కొక్కిరాల సురేఖమ్మ గారికి ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో నాయకులు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కనక జంగు పటేల్, మైనార్టీ మండల అధ్యక్షులు నిహాల్ ఖాన్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆకుల రామయ్య, సందేల తిరుపతి, సందని, మాజీ ఉపసర్పంచ్ దేవ లక్ష్మణ్, గోపతి లక్ష్మయ్య' జంగు, మన్సూర్ మర్రిపెల్లి సత్తయ్య, కుందరపు



శ్రీనివాస్, వెలమల అర్జయ్య, బత్తుల శ్రీనివాస్ గేడెం మధు, ఆనంద్, శివ గణేష్ యూత్ అధ్యక్షులు దుర్గం రవీందర్, మాదిగ సంఘము అధ్యక్షులు జిల్లపెల్లి వినయ్ రాజ్, గ్రామ మైనార్టీ యూత్ అధ్యక్షులు శోహెల్ ఖాన్, బుద్దె బానేష్, మలేం రాకేష్, సందేల వంశీ, వార్డు మెంబర్ పున్నం చంద్, ఇజార్ ఖాన్, షబ్బీర్, ఈర్ల రాజేందర్, రాజేందర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు.

సాయి శ్రీనివాస్ గోదాంలో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి



- కార్మికుల శ్రమ దోపిడీకి అడ్డుకట్ట వేయాలి..

- కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

- గొల్లపల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన..

- కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరిక..

కొండాపూర్ (విజన్ ఆంధ్ర నవంబర్ 21) : మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఉన్న సాయి శ్రీనివాస్ కాంట్రాక్టర్‌కు చెందిన సీసాల గోదాంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో గోదాం ఎదుట ఆందోళన నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి రాజయ్య మాట్లాడుతూ.. గోదాంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.42 వేలు చెల్లించాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రతి సంవత్సరం చెల్లించాల్సిన బోనస్‌ను వెంటనే అందజేయాలని కోరారు.

మహిళా కార్మికులకు మరుగుదొడ్లు, బాత్రూం సౌకర్యాలు లేకపోవడం, ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు నీడ సౌకర్యం కల్పించకపోవడం దారుణమన్నారు. కార్మికులకు అవసరమైన షూస్, యూనిఫాం వంటి రక్షణ పరికరాలు కూడా అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్మికుల శ్రమను దోచుకుంటూ వారి హక్కులను కాలరాస్తున్న కాంట్రాక్టర్‌పై జిల్లా కార్మిక శాఖ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోదాంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అధికారులు వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే కార్మికుల హక్కుల సాధన కోసం సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బాబురావు, ప్రవీణ్, నాయకులు ఎల్లేష్, ప్రశాంత్‌తో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.



జిల్లా కబడ్డీ జట్టులో హుస్నాబాద్ క్రీడాకారులు

- ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సత్కారం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 21 : ఉమ్మడి మెదక్ జిల్లా కబడ్డీ జట్టుకు హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించడం అభినందనీయమని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంత ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులను అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. క్రీడాకారులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడం ద్వారా వారు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం కలుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ విజయేందర్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అరవింద్, కార్యదర్శి రాజారెడ్డి, కోశాధికారి సంపత్, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్, ఈసీ సభ్యులు అజయ్, స్రవంతి, కవిత, మాధవి, లావణ్య, కళావతి పాల్గొన్నారు.

జన చైతన్య సభను విజయవంతం చేయాలి

- సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని శ్రేణులకు పిలుపు

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి,నవంబర్ 21, (విజన్ ఆంధ్ర): జన చైతన్య సభకు పార్టీ శ్రేణులు,నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. శనివారం రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు.హన్మకొండలోని కేడీసీ మైదానంలో ఆదివారం (నవంబర్ 22) రోజున జరగబోయే జనచైతన్య సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరు హాజరు కానున్నట్లు ఎర్రబెల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ... పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ఈ సభ ఎంతో కీలకమని అన్నారు. ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు,అభిమానులు సభకు పెద్ద ఎత్తున తరలి వచ్చేలా స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై పోరాటాన్ని ఉధృతం



చేసేందుకు కేటీఆర్ దిశా నిర్దేశం చేస్తారని ఎర్రబెల్లి తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మూనావత్ నరసింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, పూస మధు, కర్ర రవీందర్ రెడ్డి, ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు

- మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

- చెరువులపై మత్స్యకారులకే పూర్తి హక్కులు కల్పించాలి

- ముదిరాజ్‌లంతా ఐక్యమత్యంతో హక్కులను సాధించుకోవాలి

- రాష్ట్ర నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

గజ్వేల్, 21 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ముదిరాజ్ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ.. మత్స్యకారులందరికీ ప్రపంచ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తరతరాలుగా మత్స్య వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న ముదిరాజ్ కులస్తుల సంక్షేమానికి, ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువులపై మత్స్యకారులకే పూర్తి హక్కులు కల్పించాలని, సబ్సిడీపై వలలు, ద్విచక్ర వాహనాలు మరియు మత్స్య సంపద పెంపుదలకు నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లంతా ఐక్యమత్యంతో ఉండి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మత్స్యకార డైరెక్టర్, ప్రజ్ఞాపూర్ చేపల సొసైటీ అధ్యక్షులు ఎల్ల మల్లేశం, ఉపాధ్యక్షులు కొత్తల్లా సత్తయ్య, ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరికంటి కనకయ్య, కాటు జయరాములు, ఉపాధ్యక్షులు శ్రీరాం సంతోష్, ఎల్లా వెంకటేష్, కోశాధికారులు శ్రీకాంత్, గుర్రాల నరేష్, ముదిరాజ్ సంఘ సభ్యులు అశోక్, శ్రీనివాస్, రాజు, రమేష్, స్వామి, కరుణాకర్, శ్రీనివాస్, వెంకటేష్, కృష్ణ, కర్ణాకర్, శ్రీకాంత్, కనకయ్య, తదితరులు

వార్తల కన్నా మల్టీకలర్ ఫొటోలోనే ప్రత్యక్ష ఆకర్షణ శక్తి ఎక్కువ

-తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

హైదరాబాద్ సిటీ బ్యూరో/ఎల్బీనగర్ నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో పత్రికల్లో ప్రచురితమయ్యే వార్తల కన్నా, మల్టీకలర్ ప్రత్యక్ష ఫొటోలోనే ఎక్కువ ఆకర్షణ శక్తి ఉంటుందని, ఫోటో క్షణాల్లోనే వేల భావాలను ప్రజల హృదయాల్లోకి తీసుకెళ్లగలగుతుందని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్ మహానగరంలోని బషీర్ బాగ్ సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉత్తమ ఫోటో జర్నలిస్టుల అవార్డుల ప్రదానోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చదివిన వార్తను పాఠకులు మరిచిపోవచ్చు కానీ మనసును కదిలించే ఫోటో మాత్రం జీవితాంతం గుర్తుండిపోతుందని స్పీకర్ తెలిపారు. అందుకే ఫోటో అంటే కేవలం దృశ్యం మాత్రమే కాదని, అది ఒక చరిత్ర అని ఆయన స్పష్టం చేసారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి ప్రజాస్వామ్య ఉద్యమాల వరకు, ప్రకృతి వైపరీత్యాల నుంచి యుద్ధాల వరకు, పేదరికం నుంచి సామాజిక వివక్ష వరకు ప్రపంచ చరిత్రలో ఎన్నో కీలక ఘట్టాలను మన కళ్ల ముందు నిలిపింది ఫోటో జర్నలిజమేనని ప్రసాద్ కుమార్ కొనియాడారు. ఒక పేద తల్లి కన్నీటిని, ఆకలితో అలమటిస్తున్న చిన్నారి పరిస్థితిని, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజల ఆవేదనను, ప్రజల కోసం పోరాడుతున్న ఉద్యమకారుల తెగువను ప్రపంచానికి పరిచయం



చేసేది ఫోటో జర్నలిస్టు కెమెరానే అని ఆయన అన్నారు. ఒక ఫోటో ప్రభుత్వాన్ని ఆలోచింపజేస్తుందని, ఒక ఫోటో అధికార వ్యవస్థను ప్రశ్నిస్తుందని, ఒక ఫోటో ప్రజా ఉద్యమానికి ప్రేరణగా నిలుస్తుందని, ఒక ఫోటో సమాజంలో మార్పుకు నాంది కావచ్చని ఆయన అన్నారు. అందుకే ఫోటో జర్నలిస్టు కెమెరా ఎప్పుడూ నిజం వైపు గురిపెట్టాలని, వారి ఆలోచన ఎప్పుడూ ప్రజల పక్షాన ఉండాలని, వృత్తి నిబద్ధత ఎప్పుడూ జర్నలిజం విలువలను కాపాడాలని స్పీకర్ కోరారు. ఫోటో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, డిజిటల్ కెమెరాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానం ఫోటో జర్నలిజంలో అనేక మార్పులు తీసుకువచ్చిందని, క్షణాల్లోనే ప్రపంచవ్యాప్తంగా ఫోటోను చేరవేయగలుగుతున్న ఒక గొప్ప అవకాశం ఏర్పడడం మంచి పరిణామమే అయినప్పటికీ, ఇది ఒక పెద్ద సవాలు కూడా అని ఆయన అన్నారు. మార్ఫింగ్, ఫేక్ ఫోటోలు, ఏఐ సృష్టించిన దృశ్యాలు, తప్పుడు సమాచారంతో కూడిన చిత్రాలు సమాజాన్ని తప్పుదారి పట్టించే ప్రమాదం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ఫోటో జర్నలిస్టులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. ఇలాంటి పరిస్థితుల్లో ఫోటో జర్నలిస్టులు వృత్తి నైతికతను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోకూడదని ఆయన సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ, ఫోటో జర్నలిస్టు మీడియా సంస్థలో ఉద్యోగి మాత్రమే కాదని, అతను కాలానికి సాక్షి, చరిత్రలో సైనికుడని అభివర్ణించారు. సమాజంలో సంఘర్షణతో కూడుకున్న వృత్తుల్లో ఫోటో జర్నలిజం ఒకటని ఆయన అన్నారు. అసలే కత్తిమీద సాములాంటి జర్నలిజం వృత్తిలో ఫోటో జర్నలిస్టుల కష్టాలు వర్ణనాతీతమన్నారు. విధినిర్వహణలో కష్టాలు, కుటుంబ పోషణలో కష్టాలను ఫోటో జర్నలిస్టులు అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఫోటో జర్నలిస్టులకు తమ సంఘం అండగా నిలబడి, వారి సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్నట్లు విరాహత్ అలీ అన్నారు. ఈ సభలో ఐజేయు జాతీయ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కె.ఎన్.హరి తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఉత్తమ ఫోటో జర్నలిస్టులను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సత్కరించి, అవార్డులు అందజేశారు.

గంజాయి మత్తుపై ఖాకీల ఉక్కుపాదం!

-అనంతారం ఎక్స్ రోడ్డు వద్ద మెరుపు తనిఖీలు

-వెంబడించి పట్టుకున్న ఎస్సై బృందం

- వైద్య పరీక్షల్లో నిర్ధారణ.. కేసు నమోదు

- గంజాయి సేవిస్తే కఠిన చర్యలని హెచ్చరిక

-పెన్ పహాడ్ ఎస్సై బాలు నాయక్

పెన్‌పహాడ్, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): గంజాయి మహమ్మారిని అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఎస్సై బాలు నాయక్ తన సిబ్బంది కానిస్టేబుళ్లు ప్రవీణ్, శంకర్‌లతో కలిసి అనంతారం ఎక్స్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులను చూసి ఇద్దరు వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించారు.

వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారిని మాచారం గ్రామానికి చెందిన వెంకన్న కుమారుడు శ్రీకాంత్, పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన ఏసురత్నం కుమారుడు ఒగ్గు శ్రీనాథ్‌లుగా గుర్తించారు.

వీరు గత కొంతకాలంగా గంజాయి సేవిస్తున్నట్లు తేలడంతో ఆసుపత్రికి తరలించి మూత్ర పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో గంజాయి సేవించినట్లు నిర్ధారణ కావడంతో పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎవరైనా గంజాయి సేవిస్తే వైద్య పరీక్షల ద్వారా గుర్తించి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై బాలు నాయక్ హెచ్చరించారు.

అంతర్జాతీయ సదస్సులో...

తెలంగాణ పీజీ విద్యార్థి డాక్టర్ విదాయత్ అలీ ప్రతిభ

అసోసియేషన్ ఆఫ్ ఓరల్ అండ్ మాక్సిలోఫేషియల్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఏఐఓఎంఎస్ఐ) ఆధ్వర్యంలో నవంబర్ 19 నుంచి 22 వరకు ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ సదస్సు జరుగుతుంది.

ఈ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి వైద్య నిపుణులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఓరల్ అండ్ మాక్సిలో ఫేషియల్ సర్జరీ రంగంలో వస్తున్న ఆధునిక వైద్య విధానాలు, పరిశోధనలు, నూతన ఆవిష్కరణలపై చర్చించడంతో పాటు విజ్ఞానాన్ని పరస్పరం పంచుకునేందుకు ఈ సదస్సు వేదికగా నిలిచింది.

తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి లో గల ఎంఎన్ఆర్ డెంటల్ కళాశాల లోని ఓరల్ అండ్ మాక్సిలో ఫేషియల్ సర్జరీ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ అభ్యసిస్తున్న డాక్టర్ కె. విదాయత్ అలీ, ప్రతిష్ఠాత్మకమైన ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని తన ప్రతిభను కనబర్చి సభికులను ఆకర్శించారు. ఈ సందర్భంగా శనివారం నాడు డాక్టర్ కె. విదాయత్ అలీ తన పరిశోధన, విద్యా సంబంధిత అంశాలతో కూడిన శాస్త్రీయ పోస్టర్‌ను ప్రదర్శించారు. దాదాపు 50దేశాలతో పాటు మన దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన



ప్రముఖ ఓరల్ అండ్ మాక్సిలోఫేషియల్ సర్జన్లు, ప్రఖ్యాత విద్యావేత్తలు, వైద్య నిపుణుల సమక్షంలో ఆయన తన పరిశోధన ప్రతిభను చాటుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సులో డాక్టర్ కె. విదాయత్ అలీ పాల్గొని శాస్త్రీయ పోస్టర్‌ను ప్రదర్శించడం ఆయన విద్యా, పరిశోధనా ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఆయన సాధించిన ఈ గుర్తింపు ఎంఎన్ఆర్ డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ కు, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని చెప్పవచ్చు.

అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 418వ జయంతి వేడుకలు

- లితెలంగాణలో ప్రథమ స్థానంగా విరజిల్లుతున్న బ్రహ్మంగారి మఠం

మెదక్/రేగోడు (విజన్ ఆంధ్ర) నవంబర్ 21:రేగోడు మండల కేంద్రంలోని రేగోడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి 418వ జయంతి వేడుకల కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.తెలంగాణలో ఏకైక మఠంగా ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం,కుల మతాల అతీతంగా ఆధ్యాత్మిక వెలుగులు విరజులుతున్న రేగోడు బ్రహ్మంగారి స్వాములవారి మఠం 418వ జయంతి ఉత్సవాలు శనివారం అత్యంత వైభంగా నిర్మించారు జగత్ రెండో కందిమల్లయపల్లిగా విరుజిలుతున్న రేగోడు మఠం భక్తులతో కిటకిట్లాడింది స్వామివారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలు తరలి వచ్చారు.ఉదయం సుప్రభాత సేవలతో ప్రారంభమై వేడుకల్లో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు డోలహరణం, వేద మంత్రం భక్తి భజనలు గీతాలు మఠం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. జయంతి ఉత్సవాల సందర్భంగా రేగోడు గ్రామానికి చెందిన బందేల్లి జ్యోతి, రాజు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు కేవలం ఆధ్యాత్మిక గురువుగానే కాకుండా సమాజంలోని కుల,మత,వర్గ బేధాలు అలాగే అంటరానితనం మూఢనమ్మకాలు, సామాజిక అసమనతులను తొలగించాడానికి బోధించిన మహనీయులుగా చరిత్రలో నిలిచారు,సమస్త మానవాళి ఒక్కటే అని, మనుషుల మధ్య ఉన్నత నీచ భావాలు ఉండకూడదని ప్రతి ఒక్కరు సమాన గౌరవాన్ని అర్హులని తన బోధలతో ప్రపంచానికి చాటిచెప్పారు. సత్యం, ధర్మం, మానవత్వం, సోదర భావం ,భక్తి మార్గం అనుసరించాలని ప్రజలకు సందేశం ఇచ్చారు.స్వామివారి కాలజ్ఞాన బోధలను నేటికీ సమాజానికి మార్గదర్శక నిలుస్తున్నాయని మఠాధిపతి బద్దారం శివకుమార్ ఆచారి తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పూర్ణచందర్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా చోటు మియా, రాష్ట్ర నాయకులు పోలీస్ కృష్ణ, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్,పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, పిఏసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు,జర్నలిస్ట్ సంతోష్ రావు,మాజీ ఎంపిటిసి గొల్ల నర్సింలు, చౌదర్పల్లి సర్పంచ్ సురేందర్,గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు రాచోటి సుభాష్, కడల రాములు,రామ గౌడ్,రాధా కిషన్,ఆంజనేయులు, కాశీనాథ్, ప్రనిత్ , అనిల్ , విష్ణు, సాయి మని, విజయ్ కుమార్, శిష్య బృందం తో పాటు పలువురు రాజకీయ సామాజిక ప్రముఖులు హాజరై స్వామివాన్ని దర్శించుకున్నారు.

సోలిపేట కుటుంబంపై బీఆర్ఎస్‌కు సవతి ప్రేమే!

-రామలింగారెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా నిర్లక్ష్యం చేశారు

-ఉప ఎన్నికల్లో సుజాత.. సాధారణ ఎన్నికల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎందుకు? సమాధానం చెప్పాలి

-సిద్దిపేట సభలో సీఎం వ్యాఖ్యలపై రాజకీయ ఒత్తిళ్లతోనే మీడియా సమావేశం ఏర్పాటు చేయించారు?

-కాంగ్రెస్ నాయకులు మద్దెల స్వామి, గణేష్ పంచమి ధ్వజం

దౌల్తాబాద్,నవంబర్ 21(విజన్ ఆంధ్ర) : దివంగత మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి కుటుంబం పట్ల బీఆర్ఎస్ పార్టీ సవతి ప్రేమ చూపిస్తోందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి విమర్శించారు. రాజకీయ అవసరాల కోసం రామలింగారెడ్డి కుటుంబాన్ని ఉపయోగించుకున్న బీఆర్ఎస్ నాయకులు, ఎన్నికలు ముగిసిన తర్వాత ఆ కుటుంబానికి తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా పక్కన పెట్టారని ఆరోపించారు.

సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల నిర్వహించిన సభలో దివంగత నేత సోలిపేట రామలింగారెడ్డి గురించి చేసిన వ్యాఖ్యలపై స్పందించిన కాంగ్రెస్ నాయకులు.. రామలింగారెడ్డి కుటుంబంపై నిజంగా అభిమానం ఉంటే ఆ కుటుంబానికి రాజకీయంగా సముచిత స్థానం కల్పించి నిరూపించుకోవాలని హరీష్ రావు కు సవాల్ విసిరారు. రామలింగారెడ్డి మరణానంతరం ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రజలకు



సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఓట్ల కోసం ఫొటో.. ఎన్నికల తర్వాత నిర్లక్ష్యమా?

ఉప ఎన్నికల సమయంలో సోలిపేట సుజాతను బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దింపిన పార్టీ నాయకత్వం, ఆ తర్వాత జరిగిన సాధారణ ఎన్నికల్లో మాత్రం కొత్త ప్రభాకర్‌రెడ్డికి అవకాశం కల్పించడంలోని ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో రామలింగారెడ్డి ఫొటోను ఉపయోగించుకొని ఓట్లు అడిగిన నాయకులు.. ఎన్నికలు పూర్తయిన తర్వాత ఆయన కుటుంబానికి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత కల్పించారో చెప్పాలని నిలదీశారు. రామలింగారెడ్డి కుటుంబానికి నిజంగా గౌరవం ఇస్తున్నట్లయితే సుజాతకు పార్టీ పరంగా కీలక బాధ్యతలు ఎందుకు అప్పగించడం లేదని ప్రశ్నించారు.

రాజకీయ ఒత్తిళ్లతోనే మీడియా సమావేశమా?

సిద్దిపేట సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సోలిపేట కుటుంబ సభ్యులు మౌనంగా ఉన్న సమయంలో.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే, ఓ బీసీ విద్యార్థి నాయకుడు, సిద్దిపేట జిల్లాకు చెందిన ఓ దళిత నాయకుడిని రామలింగారెడ్డి ఇంటికి పంపించి మీడియా సమావేశం ఏర్పాటు చేయాలని ఒత్తిడి తీసుకొచ్చారన్న ఆరోపణలపై హరీశ్‌రావు స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా రాజకీయ ప్రయోజనాల కోసం వారిని తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నం జరిగిందా అని ప్రశ్నించారు.

సోలిపేట కుటుంబానికి పదవులతో గౌరవం చూపాలి

దివంగత రామలింగారెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగించాలనే చిత్తశుద్ధి బీఆర్ఎస్ నాయకత్వానికి ఉంటే సోలిపేట సుజాతను సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలిగా ప్రకటించాలని, రామలింగారెడ్డి కుమారుడు సోలిపేట సతీష్‌రెడ్డిని దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ రెండు బాధ్యతలు అప్పగించడం ద్వారా రామలింగారెడ్డి కుటుంబంపై తమకు ఉన్న గౌరవం, అభిమానం ఏమిటో బీఆర్ఎస్ నాయకులు నిరూపించుకోవాలని సూచించారు.

రామలింగారెడ్డి రాజకీయ జీవితాన్ని, ఆయన కుటుంబాన్ని ఎన్నికల అవసరాలకు మాత్రమే పరిమితం చేయకుండా రాజకీయంగా గుర్తింపు, తగిన ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఆయన కుటుంబానికి జరిగిన అన్యాయంపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత హరీశ్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డిపై ఉందని మద్దెల స్వామి, గణేష్ పంచమి స్పష్టం చేశారు.

నైపుణ్యం ఉంటేనే ఉద్యోగం ఆ నైపుణ్యాన్ని ఫ్రీగా నేర్పే స్కిల్ ఫ్యాక్టరీ కల్వకుర్తిలో!

-సుంకిరెడ్డి స్కిల్ ఫ్యాక్టరీ

- గ్రామీణ యువతకు ఉచితంగా AI, C²y•, పైథాన్, డిజిటల్ మార్కెటింగ్, టాలీ, GST - డిసెంబర్ 1 నుంచి క్లాసులు

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, కల్వకుర్తి, నవంబర్ 21, విజన్ ఆంధ్ర: ఒకప్పుడు కల్వకుర్తిలో చదువుకున్న పిల్లల పరిస్థితి ఎలా ఉండేదో తెలుసా. ఇంటర్ అయిపోతుంది, డిగ్రీ అయిపోతుంది, చేతిలో సర్టిఫికెట్ వస్తుంది, కానీ ఆ తర్వాత ఏం చేయాలో తెలియక చాలా మంది ఇంట్లోనే కూర్చుండిపోయేవారు. చదువు ఉంది, తెలివి ఉంది, కష్టపడాలనే తపన ఉంది, కానీ ఉద్యోగం ఇచ్చే కంపెనీలు అడిగే ఒక్క ప్రశ్నకు సమాధానం ఉండేది కాదు. నీకు ఏం వచ్చు అని అడిగితే ఏం చెప్పాలో తెలిసేది కాదు. పుస్తకాల్లో చదివిన చదువు తప్ప కంప్యూటర్ ముందు కూర్చొని పని చేసిన అనుభవం ఉండేది కాదు. కోడింగ్ అంటే ఏమిటో, డేటా అంటే ఏమిటో, డిజిటల్ మార్కెటింగ్ అంటే ఏమిటో తెలిసేది కాదు.

అలాంటి చదువు నేర్చుకోవాలంటే హైదరాబాద్ వెళ్లాల్సిందే. అక్కడికి వెళ్తే ఒక కోర్సుకు యాభై వేలు, ఇంకో కోర్సుకు లక్ష రూపాయలు అని చెబుతారు. దానికి తోడు రూమ్ అద్దె, తిండి ఖర్చు, బస్ ఛార్జీలు అన్నీ కలిపితే సామాన్య కుటుంబానికి అది పెద్ద భారమే. అందుకే చాలా మంది పిల్లలు మధ్యలోనే ఆగిపోయేవారు. డబ్బు ఉన్నవాళ్లు ముందుకు వెళ్లిపోతుంటే, డబ్బు లేని వాళ్లు వెనకబడిపోతున్నారు. ఈ తేడాను పోగొట్టాలనే ఆలోచనతోనే కల్వకుర్తిలో ఒక కొత్త ప్రయాణం మొదలవుతోంది. దాని పేరే సుంకిరెడ్డి స్కిల్ ఫ్యాక్టరీ.

ఈ స్కిల్ ఫ్యాక్టరీ వెనుక ఉన్నది ఐక్యత ఫౌండేషన్. ఈ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, అలాగే టాస్క్ సిఓఓ గా పని చేస్తున్న శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో, గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమం మొదలవుతోంది. ఆయన ఆలోచన చాలా సులభమైనది, కానీ చాలా గొప్పది. పట్టణాల్లోని పిల్లలకు దొరికే చదువు పల్లెల్లోని పిల్లలకు కూడా దొరకాలి. డబ్బు లేదని ఏ ఒక్కరి భవిష్యత్తు ఆగిపోకూడదు. ఆర్థిక పరిస్థితి ఎవరి కలలకు అడ్డు కాకూడదు. గ్రామీణ యువత కూడా రేపటి టెక్నాలజీ ప్రపంచంలో ధైర్యంగా నిలబడాలి. అదే ఈ స్కిల్ ఫ్యాక్టరీకి పునాది.

ఈ స్కిల్ ఫ్యాక్టరీ అంటే ఏదో ఒక కోచింగ్ సెంటర్ అని అనుకుంటే పొరపాటు. ఇది నిజంగా ఒక ఫ్యాక్టరీ లాంటిది. ఫ్యాక్టరీలో ముడి సరుకు వెళ్లి తయారైన వస్తువు బయటకు వచ్చినట్టు, ఇక్కడికి నైపుణ్యం లేకుండా వచ్చిన యువత నైపుణ్యంతో, ధైర్యంతో, ఉద్యోగానికి సిద్ధంగా బయటకు వెళ్తారు. ఈ కార్యక్రమం డిసెంబర్ ఒకటో తేదీ మంగళవారం నుంచి కల్వకుర్తిలో ఎంఆర్ఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న పాత కృష్ణవేణి జూనియర్ కాలేజ్ బిల్డింగ్ లో మొదలవుతోంది. ఇక్కడ చేరడానికి ఒక్క రూపాయి కూడా కట్టక్కర్లేదు. కంప్యూటర్ ల్యాబ్ తో సహా అంతా పూర్తిగా ఉచితం. వివరాల కోసం ఆరు మూడు సున్నా సున్నా ఐదు ఐదు మూడు నాలుగు ఆరు ఏడు నంబర్ కు ఫోన్ చేస్తే చాలు. రిజిస్ట్రేషన్ కోసం ఇచ్చిన గూగుల్ ఫామ్ లింక్ ద్వారా కూడా పేరు నమోదు చేసుకోవచ్చు.

ఇప్పుడు అసలు విషయానికి వద్దాం. ఇక్కడ ఏం నేర్పిస్తారు, ఏ కోర్సు చేస్తే ఏం వస్తుంది అనేది చాలా మందికి ఉన్న పెద్ద సందేహం. ముందుగా ఈ రోజుల్లో ప్రపంచాన్ని నడుపుతున్న అత్యంత ముఖ్యమైన టెక్నాలజీ గురించి చెప్పుకోవాలి. అదే కృత్రిమ మేధస్సు, అంటే ఏఐ, దానితో పాటు యంత్రాలు సొంతంగా నేర్చుకోవడం అంటే మెషిన్ లెర్నింగ్. మనం రోజూ ఫోన్ లో వాడే చాట్ జిపిటి ఎలా పని చేస్తుందో, యూట్యూబ్ మనకు నచ్చే వీడియోలను ఎలా చూపిస్తుందో, బ్యాంకుల్లో మోసాలను కంప్యూటర్ ఎలా పట్టుకుంటుందో, ఆన్ లైన్ షాపింగ్ లో మనకు నచ్చే వస్తువులను ఎలా సూచిస్తుందో ఇక్కడ చాలా సులభంగా, అర్థమయ్యే భాషలో నేర్పిస్తారు. ఈ కోర్సులో ఏఐ ప్రాథమిక పరిజ్ఞానం, మెషిన్ లెర్నింగ్ పరిచయం, పైథాన్ ప్రోగ్రామింగ్ ప్రాథమిక అంశాలు, డేటా అనాలిసిస్ పరిచయం, ఏఐ టూల్స్ వినియోగం, డేటా ఆధారంగా అంచనాలు వేయడం, ఏఐ ఆధారిత చిన్న ప్రాజెక్టులు చేయడం, వాస్తవ జీవితంలో ఏఐ వినియోగం అన్నీ ఉంటాయి. ఇంటర్ పూర్తి చేసిన వారు, డిగ్రీ చదువుతున్న బిఏ, బికాం, బిఎస్సీ విద్యార్థులు, బిటెక్, ఎంటెక్ విద్యార్థులు, డిప్లొమా పూర్తి చేసిన వారు, కంప్యూటర్ టెక్నాలజీపై ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఎవరైనా ఈ కోర్సుకు అర్హులే. దీన్ని నేర్చుకుంటే ఏఐ డెవలపర్, మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్, జూనియర్ డేటా అనలిస్ట్, ఏఐ అప్లికేషన్ డెవలపర్, పైథాన్ డెవలపర్, డేటా సైన్స్ అసోసియేట్, ఏఐ టూల్స్ స్పెషలిస్ట్ వంటి ఉద్యోగాలకు ప్రయత్నించవచ్చు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెరగడం, కంప్యూటర్ల ద్వారా క్లిష్టమైన పనులను సులభంగా చేయడం నేర్చుకోవడం, డేటాను విశ్లేషించి సమస్యలకు పరిష్కారాలు కనుగొనే నైపుణ్యం పెరగడం, సాఫ్ట్ వేర్, ఐటి రంగాల్లో కెరీర్ కు పునాది ఏర్పడటం ఇవన్నీ ఈ కోర్సు వల్ల కలిగే ప్రయోజనాలు. ఆ తర్వాత చెప్పుకోవాల్సింది జావా ఫుల్ స్టాక్ డెవలప్ మెంట్ గురించి. జావా అంటే సాఫ్ట్ వేర్ ప్రపంచానికి రారాజు లాంటిది. బ్యాంకులు, పెద్ద కంపెనీలు, వెబ్ సైట్లు, యాప్ లు అన్నీ జావాతోనే నడుస్తున్నాయి. ఫుల్ స్టాక్ అంటే ఒక వెబ్ సైట్ ను మొదలు నుంచి చివరి వరకు ఒంటరిగా తయారు చేయగల సామర్థ్యం. ఇక్కడ కోర్ జావా, అడ్వాన్స్ డ్ జావా, హెచ్ టిఎమ్ ఎల్, సిఎస్ఎస్, జావా స్క్రిప్ట్, స్ప్రింగ్ బూట్, డేటాబేస్, ఫ్రంట్ ఎండ్, బ్యాక్ ఎండ్ అన్నీ నేర్పిస్తారు. దీన్ని నేర్చుకుంటే జావా డెవలపర్, ఫుల్ స్టాక్ డెవలపర్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్, వెబ్ డెవలపర్ గా స్థిరపడవచ్చు. పైథాన్ ప్రోగ్రామింగ్ గురించి కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఎందుకంటే కోడింగ్ అంటే భయపడే వారు కూడా పైథాన్ ను ఇంగ్లీష్ చదివినంత సులభంగా నేర్చుకోవచ్చు. ఇక్కడ పైథాన్ బేసిక్స్ నుంచి అడ్వాన్స్ డ్ వరకు, డేటా హ్యాండ్లింగ్, చిన్న ప్రాజెక్టులు, ఏఐ, డేటా సైన్స్ కు పునాది అన్నీ నేర్పిస్తారు. దీని ద్వారా పైథాన్ డెవలపర్, డేటా అనలిస్ట్, ఆటోమేషన్ ఎగ్జిక్యూటివ్, బ్యాక్ ఎండ్ డెవలపర్ వంటి ఉద్యోగాలు పొందవచ్చు.

అలాగే ఎస్ క్యూ ఎల్, డేటాబేస్ మేనేజ్ మెంట్ కూడా ఇక్కడ ఉంటుంది. ప్రతి కంపెనీకి కస్టమర్ల వివరాలు, అమ్మకాలు, బిల్లులు, ఉద్యోగుల వివరాలు వంటి డేటా ఉంటుంది. ఆ డేటాను భద్రపరచడం, అవసరమైనప్పుడు తీసుకురావడం, విశ్లేషించడం అనేది ఎస్ క్యూ ఎల్ పని. ఇక్కడ ఎస్ క్యూ ఎల్ క్వెరీలు రాయడం, డేటాబేస్ తయారు చేయడం, డేటాను భద్రపరచడం, విశ్లేషించడం నేర్పిస్తారు. దీని ద్వారా ఎస్ క్యూ ఎల్ డెవలపర్, డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్, డేటా అనలిస్ట్, ఎంఐఎస్ ఎగ్జిక్యూటివ్ గా స్థిరపడవచ్చు. నాన్ ఐటి బ్యాక్ గ్రౌండ్ ఉన్న బికాం, బిఏ వాళ్లు కూడా ఈ కోర్సుతో ఐటి ఉద్యోగంలోకి వెళ్లవచ్చు.



చదువుతో సంబంధం లేకుండా, ఫోన్ వాడటం వచ్చిన ప్రతి ఒక్కరూ నేర్చుకోగలిగే డిజిటల్ మార్కెటింగ్ కూడా ఇక్కడ ఒక ముఖ్యమైన భాగం. ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్ మార్కెటింగ్, గూగుల్ యాడ్స్, ఎస్ ఇఓ, కంటెంట్ క్రియేషన్, వాట్సాప్ బిజినెస్, బ్రాండింగ్ అన్నీ ఇందులో ఉంటాయి. దీన్ని నేర్చుకుంటే డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, సోషల్ మీడియా మేనేజర్, ఎస్ ఇఓ అనలిస్ట్, కంటెంట్ క్రియేటర్ గా పని చేయవచ్చు. అంతేకాదు, ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా సొంతంగా ఫ్రీలాన్స్ పనులు చేసుకుంటూ ఇంట్లో నుంచే సంపాదించుకోవచ్చు. మీ ఊరి బట్టల షాపుకు, హోటల్ కు మీరే డిజిటల్ మార్కెటింగ్ చేసి పెట్టి డబ్బు సంపాదించవచ్చు.

ఏ ఆఫీస్ లో ఉద్యోగం కావాలన్నా తప్పనిసరిగా రావాల్సిన అడ్వాన్స్ డ్ ఎక్సెల్ ను కూడా ఇక్కడ నేర్పిస్తారు. ఎక్సెల్ బేసిక్స్ నుంచి వి లుక్ అప్, పైవట్ టేబుల్, ఫార్ములాలు, డాష్ బోర్డ్, ఎంఐఎస్ రిపోర్టులు తయారు చేయడం వరకు అన్నీ నేర్పిస్తారు. దీని ద్వారా ఎంఐఎస్ ఎగ్జిక్యూటివ్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఆఫీస్ అసిస్టెంట్, అకౌంటెంట్ అసిస్టెంట్ గా ఉద్యోగం పొందవచ్చు. ప్రతి షాపుకు, ప్రతి కంపెనీకి కావాల్సిన అకౌంటెంట్ పనికి అవసరమైన జీఎస్టీ, టాలీ, ట్యాక్సేషన్ ను కూడా ఇక్కడే నేర్పిస్తారు. టాలీ ప్రైమ్, జీఎస్టీ రిటర్నులు, బిల్లింగ్, అకౌంట్స్ నిర్వహణ, ట్యాక్సేషన్ బేసిక్స్ అన్నీ ఇందులో ఉంటాయి. దీని ద్వారా అకౌంటెంట్, టాలీ ఆపరేటర్, జీఎస్టీ అసిస్టెంట్, బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్ గా స్థిరపడవచ్చు. బికాం, బిబిఏ చదివిన వారికి ఇది బంగారు అవకాశం. చివరగా చెప్పుకోవాల్సింది నాన్ ఐటి, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ గురించి. కోర్సు నేర్చుకుంటే సరిపోదు, ఇంటర్వ్యూలో ధైర్యంగా మాట్లాడగలగాలి కదా, అందుకే కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్ స్పీకింగ్, రెజ్యూమె తయారీ, ఇంటర్వ్యూలో ఎలా మాట్లాడాలి, బాడీ లాంగ్వేజ్, ప్లేస్ మెంట్ సహకారం అన్నీ ఇక్కడ ప్రత్యేకంగా నేర్పించబోతున్నారు. కేవలం కోర్సుల శిక్షణకే పరిమితం కాకుండా ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధి, ఇంటర్వ్యూ మార్గదర్శకత్వం, ప్లేస్ మెంట్ సహకారం కూడా అందించనున్నారు. అందుకే ఇంటర్ పూర్తి చేసిన వారైనా, డిగ్రీ చదువుతున్న వారైనా, బిఏ, బికాం, బిఎస్సీ, బిటెక్, డిప్లొమా చేసిన వారైనా, ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులైనా, ఎవరైనా సరే ఇక్కడికి రావచ్చు. చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఇక్కడ ఏదో ఒక దారి ఉంటుంది. డిసెంబర్ ఒకటో తేదీన మొదలయ్యే ఈ క్లాసుల్లో చేరడానికి సీట్లు చాలా తక్కువగా ఉన్నాయి. ఆలస్యం చేస్తే ఈ అవకాశం చేజారిపోతుంది. అందుకే ఈ రోజే ఫోన్ చేసి మీ పేరు నమోదు చేసుకోండి. మీ ఊరిలోనే, మీ ఇంటి పక్కనే వస్తున్న ఈ గొప్ప అవకాశాన్ని వదులుకోవద్దు. గ్రామీణ యువతకు సాంకేతిక విద్య, నైపుణ్యంతో ఉపాధి, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే ఈ ప్రయాణంలో భాగం కండి.

విద్యార్థుల్లో ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించాలి

మహబూబ్ నగర్ నవంబర్ 21 విజన్ ఆంధ్ర ప్రతినిధి: ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు ఎన్నికల్లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాఎజుజ్ఞూ (రాఎరివమిఫ్అఎ ఎశీవతీం' జుఎఐమిఫ్అశీఅ ఖఅఎ జుశ్రీవఛీశీఖ్రీ ఇ్రుఖీఅఎజుఙ్అశీఆ) కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ (జుఎజ) కార్యక్రమాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఞణజ) సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రాముఖ్యత, రాజ్యాంగబద్ధమైన బాధ్యతలు, ఓటు హక్కు వినియోగం, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయకుమారి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటుకు ఎంతో విలువ ఉంటుందని, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. భవిష్యత్తులో ఓటర్లుగా మారనున్న విద్యార్థులు ఇప్పటి నుంచే ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాముఖ్యత, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో పాటు సమాజంలోని ఇతరులకు కూడా ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి, చైతన్యవంతమైన ఓటర్ల నిర్మాణంలో వారధులుగా నిలవాలని పిలుపునిచ్చారు.

పోటీల్లో విజేతలు

క్విజ్ పోటీలు:

1. నసురుల్లాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రిషిత ప్రథమ స్థానం సాధించారు.
2. భూత్పూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన నికిత ద్వితీయ స్థానం సాధించారు.
3. దేవరకద్ర కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన హన్సిక తృతీయ స్థానం సాధించారు.

వ్యాసరచన పోటీలు:

1. పెద్ద ఆదిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీతేజ్ ప్రథమ స్థానం సాధించారు.
2. మునిమోక్షం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జ్యోతి ద్వితీయ స్థానం సాధించారు.
3. వేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అనూష తృతీయ స్థానం సాధించారు.

రెండు పోటీల్లోనూ మొదటి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు అధికారులు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జమీా సుధాకర్ రెడ్డి, చామీా శ్రీనివాస్, సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రథంగ పాణి రెడ్డి, విష్ణువర్ధన్ గౌడ్, బాలవర్ధన్ రెడ్డి, వెంకట్, జుర్రు నారాయణ, పాండురంగ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

మహంకాళమ్మ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దౌల్తాబాద్,నవంబర్ 21(విజన్ ఆంధ్ర): గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని దీపాయంపల్లి గ్రామంలో శ్రీ మహంకాళమ్మ నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన చెరుకు శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు, భక్తులు సమష్టిగా ముందుకొచ్చి ఇలాంటి ధార్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పడాల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్, దీపాయంపల్లి సర్పంచ్ గజ్వేల్ దుర్గేశ్, మాచిన్‌పల్లి సర్పంచ్ బొక్కల నాగరాజు, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్, ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ బోర్రోళ్ల స్వామి, మండల నాయకులు రైతన్న, నారెడ్డి యాదవరెడ్డి, తలారి నర్సింలు, బలవంతుల లింగం, బుచ్చిరెడ్డి, నారెడ్డి మహిపాల్ రెడ్డి, నారెడ్డి కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ సంపద పరిరక్షణపై భావితరాలకు అవగాహన కల్పించడమే లక్ష్యం

- ప్రపంచ వారసత్వ వారోత్సవాల్లో భాగంగా గొల్లత్తగుడి జైన దేవాలయ సందర్శన

- చిత్రలేఖన పోటీలు

మహబూబ్ నగర్ నవంబర్ 21 విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రపంచ వారసత్వ వారోత్సవాలు (నవంబర్ 19 నుంచి 25 వరకు) – 2026 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వారసత్వ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మన ప్రాంత చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మండలం అల్వన్ పల్లి గ్రామంలోని వారసత్వ శాఖ రక్షిత కట్టడమైన గొల్లత్తగుడి జైన ఇటుక దేవాలయాన్ని విద్యార్థులు క్షేత్రస్థాయిలో సందర్శించారు. గ్రామ సర్పంచ్ కె.ఎస్. దాస్ సహకారంతో అల్వాల్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ సందర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ చారిత్రక ప్రాముఖ్యత, ప్రాచీన ఇటుక నిర్మాణ శైలి, జైన మత వారసత్వ విశేషాలు, అక్కడి పురావస్తు అవశేషాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ క్షేత్రస్థాయి సందర్శన ద్వారా విద్యార్థులు ప్రాచీన జైన దేవాలయ నిర్మాణ విశిష్టతను, మన ప్రాంత చారిత్రక వైభవాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కలిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యాయులు, ఉపసర్పంచ్ రాఘవులు పాల్గొన్నారు. అదేవిధంగా పిల్లలమర్రి మ్యూజియంలో షాషాబ్ గుట్ట హైస్కూల్ విద్యార్థులకు 'వారసత్వ కట్టడాలు -- మన చారిత్రక సంపద' అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తమ చిత్రాల ద్వారా చారిత్రక కట్టడాల ప్రాముఖ్యతను, మన వారసత్వ సంపద పట్ల తమకున్న అభిరుచిని చాటుకున్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సహాయ సంచాలకులు వి. నాగలక్ష్మి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన అపురూపమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వారసత్వ కట్టడాల చరిత్ర, వాటి నిర్మాణ విశిష్టతను తెలుసుకోవడంతో పాటు వాటి పరిరక్షణ ఆవశ్యకతపై విద్యార్థులు చిన్ననాటి నుంచే అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చారిత్రక కట్టడాలను ప్రత్యక్షంగా సందర్శించడం, వాటి విశిష్టతను తెలుసుకోవడం, సృజనాత్మక పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో చరిత్ర పట్ల ఆసక్తి, సంస్కృతి పట్ల గౌరవం, వారసత్వ సంపద పరిరక్షణపై బాధ్యత పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు. మన అమూల్యమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను కాపాడి భావితరాలకు అందించడమే ప్రపంచ వారసత్వ వారోత్సవాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

రీజినల్ రింగ్ రోడ్డు, భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి:



- భూములు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం అందించాలి,

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,

మెదక్, నవంబర్ 21:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : మెదక్ జిల్లా పరిధిలో రీజినల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లో ఆర్డీవోలు, తాహసిల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రోడ్డు నిర్మాణాల కోసం భూములు కోల్పోతున్న రైతులు, భూ యజమానులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ భూసేకరణ, భూముల విలువ నిర్ధారణ, పరిహారం చెల్లింపు ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పరిహారం అందించాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు భూసేకరణ ప్రక్రియ కీలకమైనందున అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పనుల్లో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్,ఆర్డీవోలు రమాదేవి, భావయ్య, ఏడి సర్వే కిషన్, తాహసిల్దారులు శ్రీనివాస్, కమలాద్రి, రజని, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి,

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,

మెదక్, నవంబర్ 21:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి)

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో అర్హులైన లబ్ధిదారుల నమోదు ప్రక్రియను ఎలాంటి తప్పులకు తావులేకుండా, పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పథకం అమలులో భాగంగా స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,అధికారులు ప్రతి లబ్ధిదారుడి వివరాలను సంబంధిత పోర్టల్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ నంబర్ కీలకమని, ఈ వివరాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని తెలిపారు. ఎవరి పేరుపై జీవిత బీమా నమోదు చేయించుకోవాలనుకుంటున్నారో కుటుంబ సభ్యుల నుంచి స్పష్టమైన వివరాలు సేకరించాలని సూచించారు. ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి మాత్రమే బీమా పొందే అవకాశం ఉన్నందున అర్హులైన వ్యక్తిని కుటుంబ సభ్యుల సమ్మతితో గుర్తించాలన్నారు. బీమా నమోదు చేసుకునే వ్యక్తి తప్పనిసరిగా నమోదు కేంద్రానికి స్వయంగా హాజరుకావాలని స్పష్టం చేశారు. అదేవిధంగా నామినీ వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పోర్టల్‌లో నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డులో ఒక్క వ్యక్తి మాత్రమే ఉన్న కుటుంబానికి ఈ పథకం కింద బీమా నమోదు చేసుకునే అవకాశం లేదని తెలిపారు. నెల రోజుల వ్యవధిలో బీమా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్దేశిత గడువులోగా అర్హులైన లబ్ధిదారులందరి నమోదు పూర్తయ్యేలా స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ముఖ్య ప్రణాళిక అధికారి సురేష్, ఈ డి యం సందీప్ లు పాల్గొన్నారు.



శనివారం నాడు కోయిలకొండ లోని పలు ప్రథమ చికిత్స కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ .శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ

మహబూబ్ నగర్ : శనివారం నాడు కోయిలకొండ లోని పలు ప్రథమ చికిత్స కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ .శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 8 ప్రథమ చికిత్స కేంద్రాలను, రిజిస్టర్ చేసుకోకుండా నిర్వహిస్తున్న ఒక ఆసుపత్రిని మరియు నాలుగు డయాగ్నస్టిక్ సెంటర్ లను మూసివేయడం జరిగినది. రిజిస్టర్ అయినా రెండు ఆసుపత్రుల్లో కూడా తనిఖీలు నిర్వహించడం జరిగింది. అర్హత గల వారు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా క్లినిక్ లను,ఆసుపత్రులను, డయాగ్నొస్టిక్ సెంటర్లను నిర్వహించాలని ఆదేశించడం జరిగింది.ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని లేని యెడల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎవరు కూడా అర్హతకు మించి వైద్యము చేయకూడదని, అధిక మొత్తంలో యాంటీ బయాటిక్స్ వాడడం వలన వ్యాధి నిరోధక శక్తి నశించి పలు ఇతర సమస్యలకు దారితీస్తుందని అన్నారు.కావున అర్హత గల వైద్యుల చేతనే చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసి ప్రోగ్రామ్ అధికారి డా. రాజు నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి జి.నరసింహారెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ హనుమంతు, సిద్ధిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.



చౌటకూర్ మండలంలో నవంబర్ 22న పోలియో చుక్కల కార్యక్రమం



ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేష్ ముదిరాజ్

చౌటకూర్ నవంబర్ 21 (విజన్ ఆంధ్ర):- తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నవంబర్ 22, 2026 ఆదివారం నిర్వహించనున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ ముదిరాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఐదేళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. భారతదేశం పోలియో రహిత దేశంగా నిలిచినప్పటికీ, ప్రపంచంలోని కొన్ని దేశాల్లో ఇప్పటికీ పోలియో వైరస్ ఉనికిలో ఉందని, తిరిగి వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తెలిపారు.పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి పోలియో కార్యక్రమంలోనూ చిన్నారులకు రెండు చుక్కలు వేయించాలని కోరారు. పోలియోపై దేశం సాధించిన విజయాన్ని కొనసాగించేందుకు తల్లిదండ్రులు, ప్రజలు ఆరోగ్య శాఖకు సహకరించాలని పిలుపునిచ్చారు.మరిన్ని వివరాల కోసం ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు. పిల్లలకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాలుగు ప్రాథమిక టీకాలు కూడా పూర్తిచేయించాలని ఆరోగ్య శాఖ సూచించింది.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

-ఇబ్రహీంపట్నం సీఐ మద్ది మహేందర్ రెడ్డి
-ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సదస్సు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం సీఐ మద్ది మహేందర్ రెడ్డి సూచించారు. శనివారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో నషా ముక్త యువ మరియు మేరా యువభారత్ అంశానికి సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విచ్చేసి మాట్లాడుతూ... యువత మాదక ద్రవ్యాలు మరియు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనుక్షణం పరిసరాలలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాల గురించి అప్రమత్తంగా ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాధిక మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడకం వల్ల కేవలం ఒక వ్యక్తి శారీరక ఆరోగ్యానికి కాకుండా మానసిక ఆరోగ్యానికి తద్వారా ఉద్యోగము కుటుంబ జీవితం, భవిష్యత్తుపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా



చేపట్టాయన్నారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేష్ భవాని వ్యవహరించారు."నషా ముక్త యువ ప్రతిజ్ఞ " అందరిచే చేయించారు. మేరా యువభారత్ రంగారెడ్డి జిల్లా యూత్ వాలంటీర్ శ్రీధర్ మైభారత్ వెబ్సైట్ గురించి వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ భాస్కరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రమేష్, డాక్టర్ చింతల రాకేష్ భవాని, డ్రగ్స్ నిరోధక కమిటీ సమన్వయకర్త డాక్టర్ వెంకటేశ్వరరావు, మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆరుట్లలో శ్రీ బుగ్గ జాతర గోడపత్రిక విడుదల

ఇబ్రహీంపట్నం, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) : నవంబర్ 24 పౌర్ణమి నుండి ప్రారంభం కానున్న శ్రీ ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర స్వామి బుగ్గ జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దేవాలయ కమిటీ చైర్మన్ అనంగల్ల యాదయ్య ఆధ్వర్యంలో శనివారం గోడపత్రికను విడుదల చేశారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతరకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచాల పీఏసీఎస్ చైర్మన్ వెదిరె హనుమంతు రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు వెదిరె జ్యోతి, రమణ రెడ్డి, దసరమోని రమేష్, మనీపాటి వెంకటేష్, సురేష్, సపవత్ లచ్చిరాం, బత్తుల రవీందర్, గ్రామ కార్యదర్శి చిందం శ్రీశైలం, ప్రజాగళం దామర భూపాల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి, గుడ్డిమల్లి చంద్రయ్య,



మారగోని మాసయ్య గౌడ్, చిందం ఐలయ్య, పాండాల శ్రీనివాస్, మడపాకుల యాదయ్య, దూసరి రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కార్తీక్ ఆత్మహత్య అత్యంత బాధాకరం !

- కార్తీక్ కుటుంబానికి అన్ని విధాలా న్యాయం చేయాలి
- కళాశాల యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలి
- బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంగు వెంకటేష్ గౌడ్
- బొంగులూర్ జాతీయ రహదారిపై కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన

ఇబ్రహీంపట్నం, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) : బొంగులూరు క్యాంపస్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ బైపీసీ చదువుతున్న షేర్గూడెం కార్తీక్ అనే విద్యార్థి శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో కళాశాలలో ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. కార్తీక్ కుటుంబంలో గృహప్రవేశ కార్యక్రమం ఉన్నందున కళాశాలకు సెలవు ఇవ్వాలని లేదా అనుమతి ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరినప్పటికీ అనుమతి నిరాకరించారని కుటుంబ సభ్యులు, విద్యార్థుల ద్వారా తెలుస్తోంది. ఈ ఘటన వెనుక ఉన్న పూర్తి వాస్తవాలను అధికారులు



సమగ్రంగా విచారించాలి. కార్తీక్ కుటుంబానికి న్యాయం చేయాలని, కళాశాల యాజమాన్యం బాధ్యతాయుతంగా స్పందించాలని డిమాండ్ చేస్తూ బీసీ పీపుల్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్ విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనకు దిగారు. కార్తీక్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నాగార్జునసాగర్ జాతీయ రహదారిపై దాదాపు 40 నిమిషాల పాటు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నిరసనకు పలు బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఏబీవీపీ, ఏఐఎస్ఎఫ్, గిరిజన సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి కార్తీక్ కుటుంబానికి అండగా నిలిచారు.

కార్తీక్ ఆత్మహత్య ఘటనపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరపాలి కార్తీక్ కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థులపై ఒత్తిడి, వేధింపులు లేకుండా విద్యాసంస్థల్లో పటిష్టమైన నిబంధనలు అమలు చేయాలన్నారు. ఒక విద్యార్థి నిండు ప్రాణం కోల్పోవడం ఒక కుటుంబానికే కాదు, సమాజానికే తీరని లోటని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రాణాల కంటే విద్యాసంస్థల నియమాలు గొప్పవి కావన్నారు. కార్తీక్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీసీ పీపుల్స్ ఫెడరేషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆందోళనలో గుమ్మడవెల్లి జ్ఞానేశ్వర్, బంజారా జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గాంధీ నాయక్, తెలంగాణ ఉద్యమకారులు కారింగుల నరేందర్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు శివ, కత్తుల కృష్ణ, ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అనంతుల రామ్మూర్తి గౌడ్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంద స్వామి, ఎస్సీ ఎస్టీ స్టూడెంట్ ఫెడరేషన్ చింత పరశురాం, మొండి కత్తి సతీష్, బిఎస్ఎఫ్, చిన్నోజు శ్రీనివాస్ విద్యా నియంత్రణ చేసి చైర్మన్, చందర్ నాయక్, హరీష్ నాయక్, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.